అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:04 సంచిక :343 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం- 26 -ఆగస్టు - 2025

## ఏపీలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు



- వాయువ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.
- రేపు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

## సముద్రంలోకి భారీగా కృష్ణా వాటర్..
# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- బనకచర్ల ప్రాజెకు నిర్మించి రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 80శాతానికి పైగా రిజర్వాయర్లు నిండినట్లు సీఎంకు అధికారులు వివరించారు.
- ఎగువ రాష్ట్రాల ప్రవాహాలతో సముద్రలోకి 1969 టీఎంసీలు వృథాగా పోయిందని సీఎం చంద్రబాబుకు అధికారులు



మిగతాది 2లో

అమరావతి : ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల తో సముద్రంలోకి భారీగా వరద ప్రవాహం పోతోంది. దీంతో ఈ నీటిని వినియోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెకు నిర్మించి రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు. అయితే కొన్ని అభ్యంతరాల వల్లే బనకచర్ల నిర్మాణం అడుగు ముందుకు

## యూరియా కొరత.. మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ



- రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.
- 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అచ్చెన్నాయుడు వివరించారు.

## ప్రజల్లో భ్రమలు సృష్టించేందుకు
# కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న అమిత్ షా

ఢిల్లి : వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నిరాశలో కూరుకుపోయిందని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. అందుకే హస్తం పార్టీ ప్రజల్లో భ్రమలను సృష్టిస్తోందని మండిపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా పలు ముఖ్యమైన విషయాలను పంచుకున్నారు.

### 'అందుకే కాంగ్రెస్?లో నిరాశ'

"ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాభిప్రాయ కార్యక్రమాలతో ముందుకెళ్తోంది. బీజేపీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతోంది. ఈ రెండింటికి చాలా తేడా ఉంది. వరుస ఎన్నికల్లో పరాజయాల వల్ల కాంగ్రెస్ పార్టీ నిరాశలో కూరుకుపోయింది. అందుకే ప్రజల్లో భ్రమలు సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. వారి మాటలను ప్రజలు నమ్మరు. ఎందుకంటే మాకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కాంగ్రెస్

### విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై విమర్శలు



పార్టీ కంటే చాలా రెట్లు ఎక్కువ. మేం ప్రజలతో నేరుగా మాట్లాడుతాం. అధికారంలోకి మేమేదో యాదృచ్ఛికంగా రాలేదు" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

### పార్లమెంట్లోకి సీఐఎస్ఎఫ్ బలగాలపై రిప్లై

మరోవైపు, పార్లమెంట్?లో తాము నిరసన తెలియజేస్తున్నప్పుడు తమను అణిచివేయడానికి అక్కడికి సీఐఎస్ఎఫ్ బలగాలు వచ్చాయని విపక్షాలు చేసిన ఆరోపణలపై అమిత్ షా స్పందించారు. అది చట్టబద్ధమైన విపక్షాల నిరసనను అణచివేయడానికి చేసిన ప్రయత్నం కాదని వివరించారు. "ముందుగా దయచేసి ఈ ఒక్క విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోండి.

## ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు
# చెప్పనక్కర్లేదు

- ప్రధాని మోదీ డిగ్రీ వివరాల వివాదంపై ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు
- వివరాలు వెల్లడించాలన్న కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఆదేశాల రద్దు
- ఢిల్లీ యూనివర్సిటీ పిటిషన్‌కు అనుకూలంగా తీర్పు వెల్లడించిన న్యాయస్థానం
- విద్యార్థుల రికార్డులు గోప్యంగా ఉంచాల్సిన బాధ్యత యూనివర్సిటీదేనన్న వాదన
- కేవలం ఉత్సుకత కోసం సమాచారం ఇవ్వలేమని కోర్టుకు తెలిపిన డీయూ
- ఆర్టీఐ దరఖాస్తుదారు వాదనలను తోసిపుచ్చిన హైకోర్టు



ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్హతలకు సంబంధించిన వివాదంపై ఢిల్లీ హైకోర్టు సోమవారం కీలక తీర్పును వెలువరించింది. ఆయన బ్యాచిలర్ డిగ్రీ (బీఏ) వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ యూనివర్సిటీని (డీయూ) ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) జారీ చేసిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

## పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక

- అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్
- ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన అంటూ విశ్లేషణ
- ఎన్నికల్లో రిగ్గింగ్, చట్టసభలు పూర్తిగా నిర్వీర్యం
- తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి
- ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని వెల్లడి



గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకున్నారని ఒక నివేదిక సంచలన విషయాలు వెల్లడించింది. ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. మిగతా..2లో

## రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

- రష్యాలో భారతీయులకు ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుదల
- ముఖ్యంగా మెషినరీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్
- రష్యన్ కంపెనీలు భారత నైపుణ్యంపై ఆసక్తి చూపుతున్నాయని వెల్లడి
- ఇప్పటికే నిర్మాణం, టెక్స్‌టైల్ రంగాల్లో వేలాది మంది భారతీయులు
- రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ కీలక విషయాలు వెల్లడి



ఢిల్లి : రష్యాలో భారతీయ నిపుణులకు, కార్మికులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సంప్రదాయ రంగాలతో పాటు ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి కీలకమైన విభాగాల్లోనూ రష్యన్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడానికి అధిక ఆసక్తి చూపుతున్నాయి. ఈ విషయాన్ని రష్యాలో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న వినయ్ కుమార్ స్వయంగా వెల్లడించారు. మిగతా..2లో

## రాష్ట్ర రైతాంగానికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ..

- తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు.
- కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు.



హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో

## ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి,
# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం...
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై న్యాయసలహా తీసుకోనున్న నేతలు
- ఈనెల 27న బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొననున్న సీఎం, మంత్రులు



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి పయనమయ్యారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో

## బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి



- బీఆర్ఎస్‌లో తిరిగి చేరిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి
- రెండేళ్ల క్రితం పార్టీని వీడటం పొరపాటని అంగీకారం
- గతంలో తీసుకున్న నిర్ణయం పట్ల క్షమాపణ కోరిన నేత
- కమలం పార్టీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకున్న విజయ భారతి

మొదటి పేజీ తరువాయి

## ఏపీలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

అమరావతి, ఆగస్టు25 : వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలపై సముద్ర మట్టానికి 1.5 - 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే 48 గంటల్లోపు అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. రేపు (మంగళవారం) ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు , మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో రేపు(మంగళవారం) అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. అలాగే, విశాఖపట్నం జిల్లాల్లో బుధవారం అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

## రాష్ట్ర రైతాంగానికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ..

### మంత్రి తన లేఖలో ఇంకా ఏమన్నారో ఓసారి చూద్దాం..

'కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. %=ఖీజూ% లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు.

### రైతుల ముసుగులో ఆందోళనలు..

'రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవరకైనా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం...

వారు చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు రాష్ట్రపతి వద్ద, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంపై న్యాయసలహా తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పర్యటన ముగిసిన తర్వాత వీరు ఎల్లుండి (ఆగస్టు 27) బీహార్ వెళ్లనున్నారు. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న ఎన్నికల పాదయాత్రలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు తెలంగాణ మంత్రులు కూడా ఈ యాత్రకు హాజరుకానున్నారు.

## ప్రధాని మోదీ డిగ్రీ వివరాలు చెప్పనక్కర్లేదు

జస్టిస్ సచిన్ దత్తా ఈ మేరకు తీర్పును ప్రకటించారు. సీఐసీ ఆదేశాలను సవాలు చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీ గతంలో హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం, తాజాగా యూనివర్సిటీ వాదనలతో ఏకీభవించింది. 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించేందుకు అనుమతించాలంటూ నీరజ్ అనే వ్యక్తి చేసిన ఆర్టీఐ దరఖాస్తు మేరకు సీఐసీ 2016లో ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఉత్తర్వులపై హైకోర్టు 2017లోనే స్టే విధించింది. విచారణ సందర్భంగా ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. విద్యార్థుల రికార్డులను విశ్వాసంతో భద్రపరిచే బాధ్యత తమపై ఉందని, వాటిని గోప్యంగా ఉంచాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపారు. కేవలం తెలుసుకోవాలన్న ఉత్సుకత కోసం, విస్తృత ప్రజా ప్రయోజనం లేనప్పుడు ఆర్టీఐ చట్టం కింద ఆ సమాచారాన్ని బహిర్గతం చేయలేమని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ 1978లో బీఏ డిగ్రీ పొందినట్లు తమ వద్ద రికార్డులు ఉన్నాయని, వాటిని కోర్టుకు చూపడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కూడా పేర్కొన్నారు. మరోవైపు, ఆర్టీఐ దరఖాస్తుదారు తరఫు న్యాయవాది... ప్రధాని విద్యా వివరాలు తెలుసుకోవడంలో విస్తృత ప్రజా ప్రయోజనం ఉందని వాదించారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన హైకోర్టు, ఢిల్లీ యూనివర్సిటీ వాదనకే మొగ్గుచూపి సీఐసీ ఆదేశాలను రద్దు చేసింది. తాజా తీర్పుతో ఈ వివాదానికి తెరపడినట్లయింది.

## రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

ఆయన ఇటీవల రష్యా ప్రభుత్వ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలను పంచుకున్నారు. రష్యాలో మానవ వనరుల అవసరం ఉందని, అదే సమయంలో భారత్‌లో నైపుణ్యం కలిగిన మానవశక్తి అందుబాటులో ఉందని వినయ్ కుమార్ తెలిపారు. "ప్రస్తుతం రష్యా చట్టాలు, నిబంధనలు, కోటా పరిమితులకు లోబడి అక్కడి కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. ఇప్పటివరకు ఎక్కువగా నిర్మాణ, టెక్స్‌టైల్ రంగాల్లోనే మనవాళ్లు పనిచేస్తున్నారు. అయితే, ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక విభాగాల్లోనూ వారి అవసరం పెరుగుతోంది" అని ఆయన వివరించారు. భారతీయులు అధిక సంఖ్యలో రష్యాకు వస్తుండటంతో రాయబార కార్యాలయంపై పనిభారం కూడా పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం వచ్చి వెళ్లే వారికి పాస్‌పోర్ట్‌ల పునరుద్ధరణ, పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్‌లు పోగొట్టుకున్నప్పుడు అందించే సేవలు వంటి కాన్సులర్ సేవలు ఎక్కువగా అవసరమవుతున్నాయని తెలిపారు. అమెరికా, కెనడా, యూకే వంటి పాశ్చాత్య దేశాలు వలసల విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్న తరుణంలో, రష్యా భారతీయులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్-రష్యా మధ్య ఎప్పటినుంచో బలమైన స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రష్యాలో భారతీయులకు ఉపాధి అవకాశాలు పెరగడం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### సముద్రంలోకి భారీగా కృష్ణా వాటర్..


## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ఇదిలా ఉంటే ఈసారి కూడా సముద్రంలోకి వరద ప్రవాహం వృథాగా పోయింది.

### రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు.. రూ. 8 కోట్లు విడుదల

అయినా సరే హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాల కు సీఎం చంద్రబాబు కృష్ణా జలాల ను అందజేశారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్‌శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 80శాతానికి పైగా రిజర్వాయర్లు నిండినట్లు సీఎంకు అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార నదుల ద్వారా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 310 టీఎంసీలు వినియోగించినట్లు తెలిపారు. హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాల ప్రాజెక్టులకు నీళ్లు తరలించినట్లు పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా కుప్పంకు సైతం కృష్ణానీళ్లు అందజేసినట్లు చెప్పారు. ఇక ఎగువ రాష్ట్రాల ప్రవాహాలతో సముద్రలోకి 1969 టీఎంసీలు వృథాగా పోయిందని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. దీంతో 1969 టీఎంసీలు సముద్రంలో చేరడంపై ఈ సమీక్షంలో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని పాజిబులిటీ ఉన్నంత వరకూ వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరి విజయభారతి



తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయభారతి పాతగూటికి చేరారు. ఆమె బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగొచ్చారు. సుమారు రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడం తాను చేసిన పొరపాటని ఆమె అంగీకరించడం గమనార్హం. గతంలో బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేసిన ఆలూరు విజయభారతి, రెండేళ్ల క్రితం ఆ పార్టీని వీడి కమలం గూటికి చేరారు. బీజేపీలో ఆమెకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా బాధ్యతలు అప్పగించారు. అయితే, తాజాగా ఆమె తన రాజకీయ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకున్నారు. బీజేపీకి రాజీనామా చేసి, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా, రెండేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడి వెళ్లాలన్న తన నిర్ణయం సరైనది కాదని ఆమె పేర్కొన్నారు. ఆనాడు తాను తీసుకున్న నిర్ణయం పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఆమె క్షమాపణలు కోరారు. "ఈ సభాముఖంగా మీ అందరి ముందు ఒకటి చెబుతున్నాను. రామన్నా (కేటీఆర్) ఐయామ్ వెరీ సారీ. రెండేళ్ల క్రితం నేను ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నాను. మీరు ఎప్పుడైతే వెల్‌కం బ్యాక్ హోం అన్నారో.. ఎక్కడో పరాయి దేశం నుంచి నా ఇంటికి వచ్చినంత సంతోషంగా ఉంది" అని ఆమె అన్నారు. ఇకపై తన రాజకీయ ప్రస్థానం బీఆర్ఎస్ పార్టీతోనే కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# యూరియా కొరత.. మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ

మొదటి పేజీ తరువాయి

అమరావతి, ఆగస్టు25 : రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.



ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### యూరియా కొరత.. అధికారులపై

### మంత్రి పయ్యావుల ఫైర్

మరోవైపు.. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలినేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో యూరియా కొరతపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 5000 టన్నులు ఎక్కువగా మంజూరు చేసిందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ప్రతిపాదనలను ఎందుకు పంపించారని ఫైర్ అయ్యారు. సాగు విస్తీర్ణం తగ్గినా ఎందుకు యూరియా కొరత వస్తోందని నిలదీశారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూరియా పక్కదారి పట్టిందనే ఆరోపణల్లో వాస్తవం ఎంత అని ప్రశ్నించారు. సొసైటీల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

# ప్రజల్లో భ్రమలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న అమిత్ షా

మొదటి పేజీ తరువాయి



పార్లమెంటు లోపల భద్రతగా ఎవరూ ఉండాలనే నిర్ణయించే అధికారం స్పీకర్?కు ఉంటుంది. గతంలో అక్కడ దిల్లీ పోలీసులు ఉండేవారు. ఇప్పుడు సీఐఎస్ఎఫ్ బలగాలు ఉంటున్నాయి. సభా భద్రతా పరిధిలోకి వచ్చిన వెంటనే, వారిని సీఐఎస్ఎఫ్, దిల్లీ పోలీసు సిబ్బందిగా పరిగణించరు. మార్షల్స్?గా పరిగణిస్తారు. వారు స్పీకర్ ఆదేశాల మేరకు పనిచేస్తారు. స్పీకర్ ఆదేశించినప్పుడు మాత్రమే మార్షల్స్ సభలోకి ప్రవేశిస్తారు" అని అమిత్? షా స్పష్టం చేశారు. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించామని మోదీ ప్రభుత్వం అంగీకరించిందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ ఇటీవలే విమర్శించారు. సభలో వారి ఉనికికి ఏ పేరు ఉపయోగించినా అది పార్లమెంటుకు అవమానమని పేర్కొన్నారు. అమిత్ షా రాష్ట్రాల మండలి నియంత్రణను స్వాధీనం చేసుకున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సైతం ఇదే విధంగా స్పందించారు. ఈ క్రమంలో అమిత్ షా తాజా ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.

### విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై విమర్శలు!

అలాగే విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై సైతం అమిత్ షా విమర్శలు గుప్పించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని వామపక్ష సానుభూతిపరుడిగా అభివర్ణించారు. ఆయన ఇచ్చిన సల్వా జుడుంపై తీర్పు కారణంగా మరణశయ్యపై ఉన్న వామపక్ష తీవ్రవాదం రెండు దశాబ్దాలకు పైగా మనుగడ సాగించగలిగిందని అన్నారు. ఈ తీర్పుతో ఆదివాసుల ఆత్మరక్షణ హక్కును అంతం చేసి, నక్సల్స్?ను రక్షించారని ఆరోపించారు. "విపక్ష కూటమి వామపక్ష భావజాల సానుభూతిపరుడైన వ్యక్తిని తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ చేసింది. 2011 జులైలో జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్?తో కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డి సల్వా జుడుంకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. మావోయిస్టులపై పోరాటం చేసేందుకు గిరిజన యువకులను ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించడం చట్ట విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం అని తీర్పునిచ్చారు. ఛత్తీస్?గఢ్?లో బీజేపీ సర్కార్ అధికారంలో ఉన్నప్పుడు ఈ తీర్పు వెలువడింది. సల్వా జుడుం తగినంత సంఖ్యలో, శాశ్వత ప్రాతిపదికన తగిన శిక్షణ పొందిన ప్రొఫెషనల్ పోలీసు దళాన్ని కలిగి ఉండటం ద్వారా పౌరులకు తగిన భద్రత కల్పించడం కోసం రాష్ట్రం రాజ్యాంగ బాధ్యతలను విస్మరించడమే అని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పుతో రాత్రికి రాత్రే గిరిజన యువకులను తొలగించారు. చాలా చోట్ల భద్రతా దళాలపై దాడులు జరిగాయి. జస్టిస్ సుదర్శన్ రెడ్డి కంటే ముందే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి. ఎందుకంటే రాహుల్ తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా వామపక్ష భావజాలం ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంచుకున్నారు. ఈ తీర్పు కారణంగా నక్సల్స్ రక్షణ లభించింది"

### అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

### 'ఆదివాసీల రక్షణకే సల్వా జుడుం ఏర్పాటు'

విద్య, రోడ్లు, ఆరోగ్య సంరక్షణ కోరుకునే ఆదివాసీలు సల్వా జుడుంను ఏర్పాటు చేశారని అమిత్ షా తెలిపారు. తమను రక్షించుకోవడానికి గిరిజనులు సల్వా జుడుం ఏర్పాటు చేసుకున్నారని, కానీ దాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేసుకున్నారు. "సుప్రీం కోర్టు రికార్డులలో అది ఉంది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి సల్వా జుడుంను రద్దు చేశారు. ఆదివాసీల ఆత్మరక్షణ హక్కును ఆయన అంతం చేశారు. అందుకే నక్సలిజం మరో రెండు దశాబ్దాలు కొనసాగింది. సల్వా జుడుం తీర్పునిచ్చే సమయంలో నక్సలిజం అంతరించిపోయే దశలో ఉంది. ఆ తీర్పుతో సేఫ్?గా ఉండిపోయింది" అని షా తెలిపారు.

# పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక

మొదటి పేజీ తరువాయి

పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు. మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక



పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు. మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు. ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీకాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని మాటియో బియాంచి తన కథనంలో ముగించారు.

# అమెరికా ఎన్నో ప్రయత్నాలు

# కానీ తలొగ్గే ప్రసక్తే లేదు

### అమెరికాపై మండిపడ్డ ఖమేనీ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరోసారి అమెరికాపై మండిపడ్డారు. తమను లొంగదీసుకోవడానికి వాషింగ్టన్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కానీ దానిని ఎదుర్కొనేందుకు కలిసి కట్టుగా పోరాడదామని తెలిపారు. అదే సమయంలో భాగస్వామ్య పక్షాలకు పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా అమెరికాకు తలొగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి అధికారిక వెబ్‌సైట్‌లో ఓ ప్రకటన జారీ చేశారు.

### ఏ ప్రభుత్వం పాలించాలనే విషయంపై చర్చ!

అయితే జూన్‌లో తమ అణు కేంద్రాలను లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేయడం ప్రతీకార చర్యను ప్రేరేపించిందని ఖమేనీ తెలిపారు. టెహ్రాన్‌ను అస్థిరపరిచేందుకే అమెరికా ప్రణాళిక రూపొందించిందని ఆరోపణలు చేశారు. ఇటీవల యుద్ధం ప్రారంభంలో ఇజ్రాయెల్ దాడి చేసిన మరుసటి రోజు అమెరికన్ ఏజెంట్లు యూరప్‌లో భేటీ అయ్యారని తెలిపారు. తమ దేశాన్ని తదుపరి ఏ ప్రభుత్వం పాలించాలి అనే విషయంపై చర్చించారని చెప్పారు. ఏదేమైనా ఇరాన్ విధేయతగా ఉండాలని అమెరికా కోరుకుంటోందని చెప్పారు. ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ప్రభుత్వం సహా ఇరాన్ మొత్తం తమ సైన్యానికి అండగా నిలబడిందన్నారు. అందుకే శత్రువులను గట్టిగా దెబ్బతీశామని తెలిపారు. అంతర్గత విభేదాలపై హెచ్చరించారు. కొన్నివిదేశీ శక్తులు రెచ్చగొడుతున్నాయని పేర్కొన్నారు.

### అమెరికాను చాచి లెంపకాయ కొట్టాం!

కొన్ని రోజుల క్రితం ఇజ్రాయెల్?తో కాల్పుల విరమణ తర్వాత ఖమేనీ మాట్లాడారు. ఇజ్రాయెల్‌పై విజయం సాధించామన్న ఖమేనీ, అమెరికాను చాచి లెంపకాయ కొట్టామన్నారు. ఖతార్‌లోని అమెరికా బేస్‌ను తమ క్షిపణులు ధ్వంసం చేశాయని వెల్లడించారు. ఇజ్రాయెల్ అంతం అవుతందనే కారణంతో అమెరికా జోక్యం చేసుకుందని అభిప్రాయపడ్డారు. దీని వల్ల అమెరికాకు ఎలాంటి ప్రయోజనం అందుకోలేదని చెప్పారు. కాల్పుల విరమణ తర్వాత తొలిసారి టీవీ ప్రసంగం చేసిన ఖమేనీ, కిందపడ్డా తనదే పైచేయి అనే తరహాలో ఇరాన్ సుప్రీం లీడర్ మాట్లాడారు.



### ఖమేనీ హత్యను ఆపా!

అనంతరం ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో విజయం తమదే అన్న ఖమేనీ మాటలను ట్రంప్ కొట్టి పారేశారు. ఈ ఘర్షణలో ఇరాన్ ఘోరంగా ఓడిపోయందన్న వాస్తవాన్ని ఒప్పుకోవాలన్నారు. అంతేకాకుండా ఖమేనీ హత్య చేయాలని ఇజ్రాయెల్ చేసిన ప్లాన్?ను అడ్డుకున్నానని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇజ్రాయెల్? ప్రభుత్వం యుద్ధం సమయంలో ఖమేనీని హత్య చేయాలనే ప్రణాళికను రచించింని, కానీ తాను ఇజ్రాయెల్ ప్రణాళికను వీటో చేశానని చెప్పుకొచ్చారు. అయితే దాదాపు 12 రోజులుగా సాగిన ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధంతో పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. జూన్? 13న ఇరాన్?లోని అణు స్థావరాలు, మిలిటరీ కమాండర్లు, శాస్త్రవేత్తలు లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. అనంతరం ఇరాన్ ప్రతిస్పందించింది. జూన్? 22న ఇరాన్?లోని అణు స్థావరాలపై అమెరికా సైతం దాడి చేసింది. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? జోక్యం చేసుకుని ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. అనంతరం కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఇరాన్ మీడియా చెప్పింది. అటు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

## మా అనంతపురం సోక్రటీసు


'అడవిలో ఒక పేరు లేని పూవు అయి రాలిపోతాను' అని శ్రీశ్రీ గారి ఖడ్గసృష్టిలో చదివిన గుర్తు. మంచిరెడ్డి శివరామ్ రెడ్డి అస్తమించిన వార్త వినినప్పుడు నాకు ఈ కవితావాక్యమే గుర్తుకువచ్చింది. అతడు ప్రముఖ విద్యావేత్త. సామాజిక తత్వవేత్త. %ౕజుజూ% ఉద్యమ నిర్మాత. యాభై ఏండ్ల క్రితం ఒకటి రెండు తరాలకు తప్ప అతడు ఎవరికీ తెలియదు. కానీ అనంతపురం జిల్లా గ్రంథాలయానికి తెలుసు. ఆ గ్రంథాలయం ఆవరణలోని వేపచెట్టుకు తెలుసు. శిరీష వృక్షానికి తెలుసు. లలితకళాపరిషత్‌కు తెలుసు. క్లాక్ టవర్‌కు తెలుసు. అనంతపురం భౌతిక వాతావరణం నిండా సూదీదారంలా అల్లుకుపోయినవాడు. చెప్పులు లేని పాదాలతో, మాసిన గడ్డంతో, అడ్డపంచ పైన పొడుగాటి ముతక లాల్చీతో గబగబా నడుస్తూ తారసపడేవాడు. మిత్రుల భుజాలమీద ఆప్యాయంగా చేయి వేసేవాడు. లేదా వారి రెండు చేతులూ దోసిట్లోకి తీసుకుని, సంతోషంతో ఒత్తుతూ వుండేవాడు. సోక్రటీసుబీ సంతలో తాత్విక చర్చలు జరిపినట్లు ఏదో ఒక కాకా హెూటల్లో కూర్చుని, మిత్రులతో సంభాషించేవాడు. జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షి వంటి వారు చర్చకు వచ్చేవారు. ఉన్నట్లుండీ "వేర్ రిలెటివిటీ స్టాప్స్, దేర్ అద్వైత బిగిన్స్" వంటి మాటలు దొరలి, వాతావరణాన్ని ఉత్తేజపరిచేవి. మిత్రులు ఎవరు ఏ పుస్తకాలు కొత్తగా చదివినారో విచారించేవాడు. కొత్తగా ఏ కవిత్వం, ఏ కథ రాసినారో తెలుసుకుని, వినిపించమని కోరేవాడు. "కాసరమా వికారముల్ రాల్చకు" అంటూ వెర్రి కాదిది, సర్రియలిజం సోదరా.. అని బోధించేవాడు. స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ పలవరించేవాడు. స్నేహితుడు దక్షిణామూర్తిది వెన్నెల క్లినిక్ వుండేది. ఒకరోజు రాత్రి క్లినిక్‌లో కూర్చోబెట్టి పేపరు, పెన్ను చేతికి ఇచ్చి, "బుర్రలోకి వచ్చిన ఆలోచనలన్నీ రాయి!" అన్నాడు. పది నిమిషాల తర్వాత నా ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసినాడు. రాసినది ఎట్లుందోయేమోకానీ, ఏదో థెరపీ ఇచ్చినట్లు నా మనసంతా నిశ్శబ్దం ఆవరించి, ధ్యానానుభూతి కలిగింది. వేయిపడగలులో పసరిక గురించి, మాలపల్లిలో తక్కెళ్ల జగ్గడు గురించి ప్రస్తావించేవాడు. ఆయన సమక్షం తాత్విక సాహిత్య చర్చలతో విద్యున్మయమై ఆవరించేది. అప్పటికి మా మిత్రులమంతా ఆయనకంటే ఒక తరం చిన్నవాళ్లం. ఆయన చెప్పే సంగతులన్నీ చాలా సీరియస్‌గా వినేవాళ్లం. గ్రంథాలయ ఆవరణలో వేపచెట్టు కింద అతడి చుట్టూ చేరినవారిలో కవులు, రచయితలు వుండేవారు. రాయుడు, బద్వేలి రమేష్, కైలాస్, మల్లెల నరసింహమూర్తి, ఎక్కలూరి శ్రీరాములు, చిలుకూరి దేవపుత్ర, బండి నారాయణ స్వామి, రమణ జీవి, ఖాదర్ బాషా, పద్మనాభయ్య, దక్షిణామూర్తి, బోసు, రఘుబాబు వంటి పదీ పదిహేను మంది చేరేవారు. డెబ్బయ్యవ దశకంలో అనంతపురం సాంస్కృతిక వాతావరణం అంతా పద్యమయమే. పండితులు వచనకవిత్వ ప్రక్రియను వెక్కిరిస్తున్న రోజులు. కుందుర్తిబీ వచనకవిత్వాన్ని భుజాలకెత్తుకున్న రోజులు. "కుక్కలు దొంతలు పడగొట్టగలవు గానీ, పేర్చగలవా?" అని పండితోత్తములు మర్మగర్భంగా మాట్లాడుతున్న మాటలు. ఒక దినం పద్యానికీ, వచనానికీ మధ్య యుద్ధానికి అన్నట్లుగా వేదిక కూడా తయారయింది. అంతకు రెండు రోజుల ముందు తన యువ కవుల సైన్యంతో శివరామ్ సారు శిక్షణా శిబిరాన్ని నిర్వహించినాడు %-% "గ్రీకులు ఉపన్యాసాన్ని డైలాగ్ అంటారు. ఆ కళను ఎట్ల సాధింపవలె? గొణుగుతున్నట్లు చదివితే అది కవిత్వమా? చేతిలో పేపరు లేకుండా కవిత్వాన్ని గానం చేయండి. కవిత్వాన్ని భాషించండి," అన్నాడు. ఆ దినం లలితకళాపరిషత్ బయలులో ఇసుక వేస్తే రాలనంత జనం. అష్టావధానాలు, వారికి దండలు, శాలువాలు, సన్మానాలు ముగిసినాయి. ఆ తరువాత యువకవులు చెలరేగిపోయినారు. ప్రేక్షకుల చప్పట్లు, ఈలల మధ్య వచన కవిత్వాన్ని గద్దెనెక్కించినారు. స్వాంతంత్ర్యానంతరం మొలుచుకొచ్చిన కొత్త తరం కవుల సందోహం ఒక మహావృక్షమై, తెలుగు సాహిత్యాన్ని పరిపాలించబోతున్న సంకేతం అది. ఇదంతా చూసి, పెద్దాయన తిరుమల రామచంద్ర (హంపీ నుండి హరప్పాదాక) ముగ్ధులైన ఘడియ కూడా అది. "మేము చేయవలసిన పని మీరు చేసినారు. ఇది చరిత్ర. అనంతపురం సాంస్కృతిక వాతావరణంలో ఒక పెద్ద కుదుపు" అన్నారు కమ్యూనిస్టు మిత్రులు. ఈ సాహిత్య సందర్భాన్ని మొత్తం భుజానవేసుకుని నడిపించినవాడు శివరామ్ సారు. అతడు అనంతపురంలో మొట్టమొదటి లిటరరీ యాక్టివిస్టు. కొలకలూరి ఇనాక్, శింగమనేని నారాయణ గార్లకంటే ముందు అనంతపురం వాతావరణంలో ఆధునిక సాహిత్యానికి దారులు ఏర్పరిచినవాడు. యువకవుల ప్రతిభను ఛానలైజ్ చేసినవాడు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వైపు మిత్రులను ఉన్ముఖీకరణ చేసినవాడు. సమాజంలో దుష్టవిలువలను దండించిన వాడు. చలం జీవితాన్ని శ్లాఘించినవాడు. ఫాల్స్ ప్రిస్టేజ్‌ను అధిగమించినవాడు. ఉత్తరాంధ్రలో సాయుధపోరాటం జరుగుతున్న రోజులవి. పంచాది నిర్మల గురించి చెప్పేవాడు. సుబ్బారావు పాణిగ్రాహి కట్టిన పాటలను గుండెకు హత్తుకునేవాడు. ఈ సాయుధపోరాటం మా భూమి సినిమాగా రిలీజ్ అయింది. బయట నుండి తన వంతుగా ఏదో ఒకటి చేయకుండా వుండలేకపోయినాడు. "ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా..." అని పాటల రికార్డు మోగుతుండగా 'మా భూమి' సినిమా బండి బజారులో వస్తూవుంది. శివరామ్ సారు, బండి ముందు గుంపులో కలిసిపోయి ఆ సినిమా %జుఖుఎజూష్ట్రశ్రీవ్ం% పంచడం మొదలుపెట్టినాడు. "సమాజం మన మైండును కండీషన్ చేస్తుంది. బీ కేర్‌ఫుల్" అని హెచ్చరించేవాడు. "సీ సర్, సీ.. మీ మైండ్ ఏమి ఆలోచిస్తోందో గమనించండి" అనేవాడు. "నేను, నా మైండు.. అంటూ రెండు నేనులు వున్నాయా?" "చూసేవాడు, చూడబడేది రెండూ ఒకటే సర్" అనేవాడు.

# నేల విడిచిన సమరం



చిన్నపాటి ప్రాంతాన్ని ఏలిన రాజును సైతం భూమండలమేలినవాడిగా పేర్కొని ఆకాశానికెత్తడం మన ఇతిహాస, పురాణాల్లో కనిపిస్తుంది. మహాభారతంలో దుష్యంతుని గురించి నన్నయ రాస్తూ, అతడు మహాబలవంతుడనీ, దిక్కుల చివర ఏనుగులతో అలంకృతమైన భూమండలమంతా తన అధీనంలో ఉండగాబీ సూర్య కిరణాలు, గాలీ కూడా చొరలేని మహారణ్యాలను, దేశాలను అజేయ పరాక్రమంతో ఏలాడనీ అంటాడు. అన్ని రకాల బలాలూ, బలగాలూ కలిసొస్తే భూమి మొత్తాన్ని శాసించాలనే పాలకుల ఆకాంక్ష అలాంటి అభివర్ణనలలో తొంగిచూస్తుంది. యుద్ధాలనేవి భూమినింకా దాటని దశ అది. నేటి సాంకేతిక అభివృద్ధి పుణ్యమా అని యుద్ధాలు ఆకాశ మార్గం పట్టేశాయి. భూయుద్ధాలు గతస్మృతులై, యుద్ధం ఈ రోజున అక్షరాలా నేల విడిచిన సమరమైంది. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మనం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దానిని అత్యాశ్చర్య కరంగా కళ్ళకు కట్టింది. 'అర్థశాస్త్రం'తో సహా ప్రాచీన గ్రంథాలు యుద్ధతంత్రంలో చెప్పిన అన్ని ఉపాయాలను, మాయోపాయాలను, పూర్తిగా సైనిక సాయంతో కాకుండా శాస్త్ర సాంకేతిక సాయంతో అందులో ప్రయోగించినట్టు చెబుతున్నారు. అంతర్జాల కేంద్రితంగా, కృత్రిమ మేధ సృష్టించిన సమాచారంతో, ద్రోణులపైనా, గ్రౌండ్ పొజిషనింగ్ సిస్టమ్స్(జీపీఎస్)పైనా, ఉపగ్రహాలపైనా ఆధారపడి చేసిన ఎలక్ట్రానిక్ యుద్ధంగా అభివర్ణిస్తున్నారు. రష్యా సాయంతో మనం అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులను, రఫేల్ వంటి యుద్ధ విమానాలను బరిలోకి దింపి విజయవంతంగా వాడుకున్న తీరు, నేటి యుద్ధాలు భూమ్యాకాశాల మధ్య పోరుగా మారడాన్ని ప్రత్యక్షంగా చాటాయి. సాంప్రదాయిక యుద్ధాలతో పోల్చితే, ఈ గగనతల యుద్ధాలు దేశాలకూ, జనాలకూ తెచ్చిపెట్టే కష్టాలూ అనేక రెట్లు ఎక్కువనీబీ ఏ దేశానికాదేశం ఎప్పటికప్పుడు సాంకేతికంగా పై చేయిని సాధించడమే దీనికి పరిష్కారమన్న హెచ్చరికా వినిపిస్తోంది. రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో వెలుగు చూసిన వివరాలు ఇలాంటి యుద్ధాలతో ముడి పడిన ప్రమాదాలను భయభ్రాంతంగా చూపిస్తున్నాయి. ఉక్రెయిన్ జనానికి టెలివిజన్ సేవలందించే ఒక ఉపగ్రహాన్ని రష్యా నిపుణులు హ్యాక్ చేసి వాటిలో యుద్ధ శకటాల తోనూ, ఆయుధ సంపత్తితోనూ తమ సైనికులు జరిపే విన్యాసాల దృశ్యాలను ప్రసారం చేశారు. ఒక్క గుండు కూడా పేల్చకుండా, ఉపగ్రహాలను నిర్వీర్యం చేయడం ద్వారా, సమాచార అంధకారాన్ని సృష్టించి ఒక దేశ భద్రతనూ, దాని ఆర్థిక వ్యవస్థనూ దెబ్బతీసే ప్రమాదాన్ని రూపుగడుతున్నారు. సాంకేతికతను మెరుగుపరచుకుంటూ అన్ని విధాలా పోటీకి సన్నద్ధమైతే తప్ప ఈ సవాలును ఎదుర్కోవడం కష్టమనీ, సాంకేతిక సంపత్తి దేశాల మనుగడకు గీటురాయి అయిందనీ అంటున్నారు. అంతేకాదు, యుద్ధాలు గగన సీమను దాటి గ్రహాంతరాలకు చేరుకోవడమూ పొడగడుతోంది. చంద్ర మండలం మీది ఖనిజాలను, ముఖ్యంగా అణు విచ్ఛేదానికి తోడ్పడే హీలియం%-%3ను కొల్లగొట్టే పోటీకి అగ్రదేశాలు సిద్ధమవుతూ, అక్కడ అణు రియాక్టర్లను నెలకొల్పే యత్నంలో ఉన్నాయట! మబ్బు చాటు మాయా యుద్ధాలను మన పూర్వులు ఊహించకపోలేదు. రాక్షసులు వాటిలో ప్రవీణులని మన ఇతిహాస, పురాణాలంటాయి. రామాయణంలో మారీచ సుబా హులు అలాంటివారే. రావణుని కొడుకు ఇంద్రజిత్తయితే, నింగి నుంచే కానీ, నేల మీద యుద్ధం చేయడు. మాయసీతను చూపించి నిజసీతగా భ్రమింపజేసి హత మార్చడం లాంటి మాయావి చేష్టలలో రావణుడు కూడా అతనికి చాలడు. సూర్యాస్తమ యంలోగా సైంధవుని చంపుతానన్న అర్జునుని ప్రతిజ్ఞను నిజం చేయడానికి కృష్ణుడు సూర్యుడికి చక్రాన్ని అడ్డేసి సూర్యాస్తమయాన్ని సృష్టించడం నేటి కృత్రిమ సాంకేతిక విన్యాసాల్లాంటిదే. అప్పటివన్నీ ఊహలనుకుంటే, ఇప్పటి శాస్త్ర సాంకేతికత సృష్టించేవి నిండునిజాలు. యుద్ధాలు నేలనూ, నింగినీ దాటి గ్రహాంతరాలకు చేరుకునే పరిస్థితిలో శాంతి గతే మిటిబీ ఇది పురోగమనమా, తిరోగమనమా అన్న ప్రశ్నా వేసుకోక తప్పదుబీ యుద్ధమూ, శాంతి అనే జంటలో ఒకటి కాపురం కూల్చేసి గగనమార్గం పట్టిపోతే రెండవది నేల మీద కుమిలిపోతూ ఉండవలసిందేనా అన్న బాధకూ లోనవక తప్పదు. బాహ్యయుద్ధాల ఎండమావుల వేట నుంచి మనిషి వెనుదిరిగి అంతరంగ యుద్ధం వైపు ఎప్పుడు దృష్టి సారిస్తాడు?! లోకాలన్నీ జయించావు కానీ, అరిషడ్వర్గాలనే నీ లోపలి శత్రువులను ఎప్పుడు జయిస్తావని హిరణ్యకశిపుని ప్రహ్లాదుడు అడిగిన ప్రశ్న ఇప్పటికీ ఎంత ప్రాసంగికం!!

# మానవీయ సంబంధాల వంతెనలు




మరుగున పడుతున్న మానవీయ విలువలను బలంగా తట్టిలేపే కథలతో ఇటీవల వెలువడ్డ కథాసంపుటి 'వారధి'. రచయిత కటుకోజ్వల మనోహరాచారి హృదయ మార్దవం కలిగించే కథలు రాయగల చేయి తిరిగిన కథా రచయిత అని నిరూపించే కథాసంపుటి ఇది. 'వారధి' సంపుటిలోని కథలు.. ఆ కథల్లోని సన్నివేశాలు, సంఘటనలు మానవీయ పరిమళాలను వెదజల్లుతూ, పాఠకుని హృదయ లోతుల్లోకి వెళ్లి నిత్యం వెంటాడుతాయి. రచయిత ఇతర కథల్లాగే ఈ 'వారధి' సంపుటిలోని ప్రతి కథా సందేశాత్మకంగా కొనసాగింది. మానవీయ కోణాలను స్పృశిస్తూ, మానవ సంబంధాల లోతులను, మనిషి మూలాలను పట్టిచూపుతాయి. ఈ 'వారధి'లో 15 కథలున్నాయి. అన్నీ వివిధ పత్రికల్లో ప్రచురితమైనవే కాకుండా పలు బహుమతులు కూడా అందుకొన్న కథలు. నిత్యం మన చుట్టుపక్కల కదలాడే వ్యక్తులే ఈ కథల్లో పాత్రలు కాగా రచయిత తాను చూసిన, అనుభవించిన పరిసర సన్నివేశాలు, సంఘటనలనే కథలుగా అల్లినట్టు పలు కథలు రుజువుచేస్తాయి. 'పాత్రులు', 'అంగడి', 'ఆత్మ నివేదన', 'మనిషితనం', 'బెల్టుషాపు', 'బాసట' వంటి కథల్లోని సంఘటనలు నిత్యం మనకు ప్రతిచోటా దర్శనమిస్తునే ఉంటాయి. 'ఆప్తుడు', 'వెలుగు', 'సుపుత్రులు', 'బలిపిల్లలు', 'భాగ్యశ్రీ' వంటి కథల్లోని సంఘటనలు అక్కడక్కడ జరిగినవే, జరుగుతున్నవే. రచయిత తను చూసిన సంఘటనలకే చిన్న చిన్న కల్పనలు జోడించి అద్భుతమైన ముగింపునిస్తూ ఈ కథలను రాశాడు. చదువు చెప్పిన గురువు రుణాన్ని అవసరం వచ్చినపుడు ఎట్లా తీర్చుకోవాలో 'ఆప్తుడు', 'సుపుత్రులు' కథల్లో బలంగా చాటాడు. తల్లిదండ్రులు, పెద్దల పట్ల ఎంతటి ఆదరణ చూపాలో 'ఆత్మనివేదన', 'కిరాయిబంధం', 'బాసట' వంటి కథల్లో వ్యంగ్యంగా చెప్పాడు రచయిత. 'భాగ్యశ్రీ' వంటి పలు కథల్లో మానవ నైజం కనిపించగా 'మనిషితనం', 'వెలుగు', 'ఆప్తుడు' వంటి కథలు వ్యక్తిలోని కృతజ్ఞతా లక్షణాలను ప్రస్ఫుటం చేస్తాయి. 'అపాత్రదానం', 'జాతర' వంటి కథలు చక్కని సందేశాన్నిస్తాయి. ఆ మాటకొస్తే ఈ 'వారధి' సంపుటిలోని అన్ని కథలు ఏదో ఒక రూపంలో సందేశాన్నో, సమస్యకు చక్కని పరిష్కారాన్నో సూచిస్తూ ముగుస్తాయి. పాఠకులను అక్షరాల వెంట పరిగెత్తించే శిల్ప నైపుణ్యం కూడా ప్రతి కథలో దర్శనమిస్తుంది. అనుబంధాలు, ఆప్యాయతలు, మానవత్వం ఇత్యాది మానవీయ గుణాలు కరువై మనిషి మరమనిషిగా మారిన నేటి తరుణంలో ఈ కథలు అనుబంధాల పందిరులు వేసి, ఆప్యాయతల పూలు పూయించి, మానవత్వపు సుమగంధాలను వ్యాపింపజేస్తూ కుటుంబ జీవన సౌందర్యపు ఫలాలను సమాజానికి అందించే వృక్షాలై కనబడుతాయి. మానవతా విలువలను మరిచి మనిషి తనకు తానే విస్మృతికి లోనవుతున్నటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఈ 'వారధి' కథలు ప్రకృతి సిద్ధమైన ఆయుర్వేద ఔషధంగా పనిచేసి, హృదయ మార్దవం కలిగిన మనిషిగా మార్చగలవు. తెగిన బంధాలకు అనుబంధాల ముడులు వేసి మానవత్వపు వంతెనను నిర్మించగలవు. మొత్తంగా 'వారధి' కథలు నేటి సమాజానికి అత్యంత అవశ్యకం అని కథలు చదివిన ప్రతి పాఠకుడూ భావిస్తాడు.

# జీవనది ప్రవాహం మిడ్కో




తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ తాలూకాలోని కడివెండి గురించి తెలియని వారుండరు. సాయుధ పోరాటానికి నిప్పు రాజేసిన ప్రాణం దొడ్డి కొమురయ్యది. సాయుధ పోరాటం అర్ధాంతరంగా ఆపివేయాల్సి వచ్చిన తర్వాత, సాయుధ పోరాట వీరుల ఊపిరులు, వారి నినాదం ఇంకా ఆ గాలిలోనే తేలియాడుతూ ఉండొచ్చు బహుశా. అది మరోసారి నక్సల్బరీ ఉద్యమం పురుడు పోసుకుంటున్నప్పుడే యాదృచ్ఛికంగా మిడ్కో అలియాస్ గముడవెల్లి రేణుక కూడా ఈ భూమి మీదకు వచ్చింది. అది కూడా ఎక్కడైతే సాయుధ పోరాటం మొదలైందో సరిగ్గా అదే కడివెండిలో.

### మనసాక చీకటి సముద్రం

తన జీవితానికి తానే సూర్యుడు అయింది రేణుక. తను రాసినవి కథలు మాత్రమే కాదు. వాస్తవ అంశాల్లోని విభిన్న కోణాలు. ఒక అడవిని దూరం నుంచి చూసినపుడు పచ్చగా కనిపిస్తుంది. బయటి నుంచి చూసే వారికి ఉద్యమం కనిపించినట్టు. నిజానికి అక్కడ అన్ని రకాల మొక్కలు, పొదలు, భారీ వృక్షాలు, కొండలు, వాగులు, అనేక ప్రాణులు ఉన్నట్టే.. ఉద్యమంలో ఉండే రకరకాల కోణాలు, వాటి వెనుక గల కారణాలను ఒక నట్ట నడి గీత మీద నిలబడి చెబుతుంది మనకు.

### చీకటి వార్త

### ఉద్యమంలో బంధాల దారెటు?

ఉద్యమంలో ఉన్నవాళ్లు ఎందుకు వివాహం చేసుకుంటారో, సహచరులు ఉద్యమ బాట ఎందుకు ఎంచుకుంటారో విప్లవ పయనం, ప్రవాహం కథల్లో వివరిస్తూ.. కడుపున పుట్టిన బిడ్డలు ఎక్కడున్నా వారికి ఒక తోడు ఉండాలని చూడటం వెనుక తల్లిదండ్రుల తపన విప్లవ తరంలో కనిపిస్తుంది. చివరికి బంధాలన్నీ చిలకరించి పోయే లేదా దారెత్తి పోసే వాన మేఘాలు మాత్రమేనని, ఉద్యమం మాత్రం నిర్మలమైన ఆకాశం వంటిదని అది ఎప్పటికీ అలాగే ఉంటుందని అనిపిస్తుంది మనకు. అయితే రేణుక మహిళల వైపు ఆలోచించి మాత్రమే ఈ వివాహ బంధాల గురించి రాసినట్టు అనిపించింది. విప్లవ పయనంలో ఒక తోడు ఎందుకు అవసరం అయిందో, దాని కోసం లలిత పడే మానసిక సంఘర్షణ మధు, శేఖర్‌లలో కనిపించలేదు మరి.

### మీ పేర్లేంటి?

### కలలో కూడా వెంటాడే రాజ్యం దమనకాండ..

ఒక చంటి బిడ్డకు తల్లి అని అందరి ముందు నిరూపించుకోవడం అనేది ఆమెకు ఎంతటి అవమానమో, అవమానాన్ని కూడా 'ధిక్కారం' చేశారు గిరిజన మహిళలు. 'నడక ముందుకే' కథలో గోపన్న కోసం ట్యూబ్రి చేసిన త్యాగం, ఆ త్యాగాన్ని బూడిదలో పోసిన పన్నీరును చేస్తూ గోపన్న సరెండర్ అయితే, ఆ త్యాగం ఉద్యమం కోసమని.. పన్నీరు పరిమళం ఎక్కడున్నా మారదని అర్థం చేయిస్తుంది. తమకు ఆడది అయితే చాలన్నట్లు తల్లి ప్రేమలో మంగ్లీ దేహాన్ని కుక్కలు చింపిన విస్తరి చేయడం మనల్ని వెంటాడుతుంది. ఉద్యమంలో అసువులు బాసిన వాళ్ల శవాలను కూడా ఇవ్వకుండా కుటుంబ సభ్యుల దీనస్థితి, కన్నీటి అర్థింపులు అధికారులకు, రాజ్యానికి రాక్షసానందం ఇస్తుంది అనేది కఠిన వాస్తవం.

### ఒకరైపోయేలా

### బొంద జూడనైతి

ఉద్యమంలో మనుషులే కాదు అమరుల శవాలు కూడా రాజ్యాన్ని వణికిస్తాయి మరి. అయితే అమరుల కుటుంబాల్లో ఆరని శోకాన్ని నింపుతుంది. ఇక తమ వారిని చివరిసారిగా అయినా చూసుకోనివ్వని, కనీసం బూడిదను అయినా మిగలనివ్వని దుర్మార్గం 'బొంద జూడనైతి'లో మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఇక చనిపోయిన కన్నబిడ్డల గుర్తుగా, వారి త్యాగాల విలువను ముందు తరాలకు చేరవేసేందుకు కట్టే సమాధులను కూడా రాజ్యం కర్కశంగా కూల్చివేస్తుంది, చుట్టూ ఉన్నవాళ్ళని బెదిరిస్తుంది, బంధువులను ఎగేస్తుంది. ఏడ్చి ఏడ్చి కన్నీళ్లు ఇంకిపోయిన గుండె ఒక్కసారిగా లావా లాగా మారి బద్దలైతే దాని ముందు అధికారం గడ్డిపోచ అవుతుందని నాగ్గావాలెలో వెంకటమ్మ నిరూపిస్తుంది.

### అడవి బిడ్డలను కన్న తల్లులు అంతరంగం

'విప్లవ తరం', 'విప్లవంలో ఓ తల్లీ- తండ్రి', 'ఉక్కుకోట', 'మూసుకున్న హృదయం', 'తల్లి ప్రేమ', 'తుపాకులు గుంజుకొండ్రి బిడ్డా', 'ఈ శోకం ఎందరిది?', 'ఇద్దరు తల్లులు', 'నా బిడ్డనే', 'ఆ రాజకీయాలు నాగ్గావాలె' కథల్లో తల్లుల కడుపు కోత మనల్ని లుంగలు చుట్టుకుపోయే దుఃఖంలో నెట్టేస్తాయి. కన్నబిడ్డలు జుడుంలో చేరి తల్లుల కన్నీళ్లకు కారణం కావొద్దని, గిరిజన జాతిని చెరబట్టే రాజ్యం గుండాలుగా తన బిడ్డలు కాకూడదు అని భర్తను మరణం నోట్లోకి బలవంతంగా నెట్టేస్తుంది. ఈ కథ చివర్లో మల్లె తీసుకున్న నిర్ణయం మనల్ని నిజంగానే షాక్‌కి గురి చేస్తుంది. కొడుకు కోసం తన దేహాన్ని పోలీసుల పాలు చేసి మరీ తెచ్చుకున్న తల్లి. తన కన్న ప్రేమను పక్కన పెట్టి ఎందరో తల్లుల కన్నీళ్లు తుడవడానికి కొడుకును ఉద్యమంలోకి పంపిస్తుంది.

### ఈ శోకం ఎందరిది?

'ఈ శోకం ఎందరిది?' కథలో కూడా తన కొడుకు ఎన్కౌంటర్‌లో చనిపోయాడు అనుకొని ఆసుపత్రికి వచ్చి కాలింది తన కడుపు కాదని సంతోషపడకుండా.. మరో తల్లి శోకం కూడా ఇదే కదా అని గుండెలు బాదుకుంటూ ఆసుపత్రి ముందు ఏడుస్తుంది. ఒకరి నొప్పి మరొకరికి ఎలా అనుభవంలోకి వస్తుంది అనే అనుమానం అబద్ధం చేస్తూ.. అడవి బిడ్డలను కన్న తల్లుల ఆక్రందన, కన్నీటి గుండెకోత అందరిదీ ఒకటే అని చెబుతారు. 'ఇద్దరు తల్లులు' కథ మనల్ని మెలిపెట్టి చంపేస్తుంది అనడంలో పెద్ద ఆశ్చర్యం లేదు. కటిక పేదరాలి ఒక్కగానొక్క కొడుకు అడవి బాట పడితే.. ఆ తల్లి బాధ అరణ్య రోదనే. చివరికి ఆ తల్లిని మరో తల్లై కాపాడతానని పంతులమ్మ తీసుకున్న నిర్ణయం ఒకటే మనల్ని కొద్దిగ ఊరడిస్తుంది. నిజానికి నేను రాసినంత హెచ్చు స్వరంలో రేణుక చెప్పదు. అడవి బాట పట్టిన ఉద్యమకారుల్లో, ఉద్యమంలో ఉన్న ఇంద్రధనస్సుల కోణాలను మిణుగురు వెలుగై మాత్రమే చూపిస్తుంది. అవి మాత్రం మన లోపలి మనల్ని ఒక్కోసారి పిడుగులై, మరోసారి సూరీడు వెలుగై తట్టి లేపుతాయి. మీకు అరుణారుణ వందనాలు కామ్రేడ్ రేణుక..

## వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు బయలుదేరి వెళ్లిన అంతర్జాతీయ మహిళా పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మస్

**– మహిళా పవర్ లిఫ్టర్ సాదియా అల్మస్ కు ఇటీవల రూ.2.50లక్షల ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధుల కృతజ్ఞతలు**



అక్షర విజేత మంగళగిరి: కోస్తారికా రాజధాని శాన్ జోస్ లో సెప్టెంబర్ 3వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మంగళగిరికి చెందిన అంతర్జాతీయ మహిళా పవర్ లిఫ్టర్ సాదియా అల్మస్ బయలుదేరి వెళ్లినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధానీ ఆదివారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు అంతర్జాతీయ మహిళా పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మస్ కు ఇటీవల నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన విషయం విదితమే. అంతర్జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో షేక్ సాదియా అల్మస్ మంచి ప్రతిభ కనబర్చి బంగారు పతకంతో దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు, ప్రత్యేకంగా మంగళగిరి కి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో ప్రతిభ ఉన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి తమ సొంత నిధులతో ఆర్థిక సహాయం అందిస్తున్న మంత్రి నారా లోకేష్ కు జిల్లా, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, జిల్లా పవన్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్.ఎన్. వంశీకృష్ణ తదితరులు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

## నూతన డిజిటల్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం..



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన డిజిటల్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఆత్మకూరు ఏఎంసిచైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు, మండల టీడీపీ కన్వీనర్ దేవరల గంగాధర్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు, తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ చేతులు మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ డిజిటల్ కార్డ్స్ పంపిణీ చేశారు. డిజిటల్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రం నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి చుంచులూరు గ్రామ టిడిపి నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు, మర్రిపాడు టిడిపి నాయకులు మాలపాటి వెంకటేశ్వర్లు, అరికట్ల పుల్లయ్య, జనసేన నాయకులు చిన్న ఆర్ఐ సాయికిరణ్ సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో సత్య సాయి మంచినీటి పథకం కార్మికులకు ఉపశమనం



అక్షర విజేత జీలుగుమిల్లి: పోలవరం నియోజకవర్గంలో పని చేస్తున్న సత్యసాయి మంచినీటి పథకం కార్మికుల సమస్యలపై ఇటీవలే జరిగిన డిఆర్సి సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గళం విప్పారు. కార్మికులు ఎదుర్కొంటున్న జీతాల బకాయిల సమస్యను మంత్రుల సమక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కావాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డబ్ల్యూఎస్ (%=బౌ%) ఉన్నతాధికారులు స్పందించి, వచ్చే వారం రోజుల్లో దశలవారీగా కార్మికులకు జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ %-% "సత్యసాయి బాబా మంచినీటి పథకం కార్మికులు మన ప్రజలకు ప్రాణాధారమైన నీటిని సరఫరా చేస్తూ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. అలాంటి కార్మికులు ఇబ్బందులు పడకుండా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేను కట్టుబడి ఉంటాను" అన్నారు. స్థానిక ప్రజలు, సత్యసాయి మంచినీటి పథకం కార్మికులు ఎమ్మెల్యే గారి చొరవను అభినందిస్తూ, "మా సమస్యలను మనవిగా తీసుకొని ప్రభుత్వానికి తెలియజేసిన ఎమ్మెల్యే గారి పనితీరు అభినందనీయమైనది" అని హర్షం వ్యక్తం చేశారు.

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధుల కేటాయించాలి..

**కడప జిల్లా ఉక్కు పరిశ్రమ నీళ్లు,నిధులు సాధన కోసం ఉద్యమిస్తాం**

**జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**




అక్షరవిజేత,బద్వేలు/నెల్లూరు బ్యూరో : కడప జిల్లా సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధుల కేటాయింపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అవిశ్రాంత పోరాటం నిర్వహించాలి కడప జిల్లా ఉక్కు పరిశ్రమ నీళ్లు,నిధులు సాధన కోసం ఉద్యమిస్తాం..... సిపిఐ రాష్ట్ర మహాసభల్లో కడప జిల్లా నివేదిక ప్రవేశపెట్టిన జిల్లా కార్యదర్శి గాలి చంద్ర... సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఉద్యమమే ఊపిరిగా 100 వసంతాల త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలోజరుగుతున్న నేపథ్యంలో మూడవరోజు జరిగిన ప్రతినిధుల సమావేశంలో కడప జిల్లా నివేదిక, పలు తీర్మానాలను ప్రవేశపెట్టిన జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభజన చట్టంలో పొందుపరచిన హామీల అమలులో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని కడప జిల్లా ఉక్కు పరిశ్రమ శంకుస్థాపనకే పరిమితమై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి మహానాడు వేదికగా పది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పినప్పటికీ ప్రారంభించినట్లు పనులు జరుగుతున్నట్లు పత్రికల్లో మాత్రమే చూడాల్సిన పరిస్థితి ఉందని జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని అడిగితే ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కావడంతో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కి నోచుకోవడం లేదని జిల్లాలో అత్యధిక సీట్లు గెలుపొందినప్పటికీ ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు రాబట్టడంలో విఫలం చెందుతున్నారని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తే నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే సాధ్యం కానీ బనకచర్ల ప్రాజెక్టు ముందుకు తీసుకురావటం చూస్తుంటే మరొక్కసారి సీమ ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదని నూతన జిల్లాల విషయంలో కూడా అశాస్త్రీయంగా కాకుండా ప్రజల యొక్క మనోభావాలను మెజార్టీ ప్రజల ఇష్టాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని కడప జిల్లాలో ఏపీఐఐసీ కార్యాలయం ఏర్పాటు చేసి పరిశ్రమల నెలకొల్పాలని అదేవిధంగా జిల్లాలు విడిపోయిన తర్వాత డైట్ కళాశాల అన్నమయ్య జిల్లాలో మాత్రమే ఉందని కడప జిల్లాలో కూడా ఏర్పాటు చేయాలి, జిల్లాలో అధిక శాతం వ్యవసాయ ఆధారంగా జీవిస్తున్నారని వాటి అనుసంధానంగా పరిశ్రమలు నెలకొల్పాలని, ఎన్నో సంవత్సరాలగా ఎదురుచూస్తున్న కడప -బెంగళూరు, గిద్దలూరు -రైల్వే లైను పూర్తి చేయాలని తదితర అంశాలను రాష్ట్ర మహాసభలు చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ముందుకు పోతామని నివేదిక లో పెట్టారు... ఈ మహాసభల్లో కడప జిల్లా నుండి 23 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఆయన తెలిపారు...

## విజిలెన్స్ అధికారుల తనిఖీలు



అక్షర విజేత గణపవరం : నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఉన్న ఎరువులు గోదాములను రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ,గుంటూరు అధికారులైన సి .ఐ కె .చంద్రశేఖర్ , ఏ .వో ఆదినారాయణ స్థానిక మండల వ్యవసాయాధికారి టి శ్రీలత తో కలిసి తనిఖీ చేయటం జరిగింది.భౌతిక నిల్వలు, బుక్ బ్యాలెన్స్, ఆన్లైన్ నిల్వలను పరిశీలించటం జరిగింది.అన్ని సరిగా ఉన్నవని ధృవీకరించారు.ఎరువుల దుకాణాదారులు ఎమ్మార్పీకంటే ఎక్కువ ధరకు ఎరువులు అమ్మిన,కృత్రిమ కొరత సృష్టించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చంద్రబాబు నాయకత్వం ప్రజలకు... రాష్ట్రానికి తిరుగులేని రక్షణ కవచం : ప్రత్తిపాటి

- పదవుల అసంతృప్తి కంటే ప్రజల సంతోషం వల్ల కలిగే ఆత్మసంతృప్తి ఎంతో విలువైనది
- చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో మాజీమంత్రి ప్రత్తిపాటి.
- ర్యాలీలో పాల్గొన్న ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్.






అక్షర విజేత చిలకలూరిపేట : తెలుగుదేశం జెండా అంటే నమ్మకానికి, రక్షణకు ప్రతిరూపమని, పార్టీకోసం శ్రమిస్తున్న టీడీపీ సైనికుల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, వారి రక్షణతో పాటు వారి కుటుంబాల సంరక్షణ బాధ్యతల్ని భుజాన వేసుకున్న నాయకుడు చంద్రబాబని, అటువంటి నాయకత్వంలో పనిచేయడం మనందరి అదృష్టమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేట ఏ.ఎం.సీ ఛైర్మన్ గా నియమితులైన షేక్ కరిముల్లా, వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావులకు, ఇతర సభ్యులకు ప్రత్తిపాటి, మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ కృష్ణదేవరాయలు, కొమ్మాలపాటి, అరవిందబాబు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. పేరుపేరునా పలకరించి, ప్రజలు మెచ్చేలా పనిచేయాలని, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. చిలకలూరిపేట ఏ.ఎం.సీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా నియమితులైన షేక్ కరిముల్లా (టీడీపీ కరిముల్లా) నివాసమైన గుర్రాల చావిడి ప్రాంతం నుంచి అట్టహాసంగా కూటమి నాయకులతో హర్షధ్వానాలతో ప్రారంభమైన ర్యాలీ చౌత్రా సెంటర్, ఎన్.ఆర్.టీ కూడలి మీదుగా మార్కెట్ యార్డ్ వరకు సాగింది. చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారసభకు హాజరైన కూటమిపార్టీల శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు మాట్లాడారు.

### మూడుపార్టీల సమిష్టి పోరాటంతో వైసీపీ అడ్రస్ గల్లంతే

వైసీపీ విషప్రచారాన్నే నమ్ముకుందని, జగన్ అతని బృందాన్ని



కోలుకోలేనివిధంగా దెబ్బకొట్టాలంటే టీడీపీతో పాటు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాడాలని, అప్పుడే వైసీపీ అడ్రస్ గల్లంతు అవుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా పార్టీకోసం కష్టపడిన నాయకులకు సరైన పదవులు లభించడంలేదన్న ప్రత్తిపాటి. టీడీపీ అధినేత..మన ప్రియతమ నాయకులు చంద్రబాబుపై గౌరవంతో ప్రజలకోసం ఒక సత్సంకల్పంతో పనిచేయాలన్నారు. సూపర్-6.. సూపర్ హిట్ పేరిట సెప్టెంబర్ 6న అనంతపురంలో నిర్వహించే భారీసభను కూటమిశ్రేణులు కనివినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. జగన్ ఖాళీఖజానా అప్పగించినా, విధ్వంసపు పాలన చేసినా, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తూ.. మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చేందుకు చంద్రబాబు 75 ఏళ్ల వయసులో తీవ్రంగా కష్టపడుతున్నారనే నిజాన్ని టీడీపీ శ్రేణులు గుర్తించాలన్నారు. ఆయన కష్టంతో పోలిస్తే పదవులు..గుర్తింపుపట్ల ఉండే అసంతృప్తి చాలా చిన్నదన్నారు. వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కూడా మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్న ప్రత్తిపాటి.. ఆధిపత్య ధోరణి వీడి అందరూ రాష్ట్రహితంకోసం పనిచేయాలన్నారు. మన నాయకుడికి చేదోడుగా అందరం ఒకేతాటిపై నిలిచినప్పుడే కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందని, అప్పుడే రాష్ట్రం ప్రగతిపథాన నిలిచి దేశంలోనే నంబర్ 1గా నిలుస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాయకత్వం పల్నాడుజిల్లా ప్రజలకు నిజంగా అదృష్టమన్న ప్రత్తిపాటి, ప్రతి నాయకుడిని కార్యకర్తలను సంతోషపెట్టడమే లక్ష్యంగా ఎంపీ కృష్ణదేవరాయలు పనిచేస్తున్నారన్నారు. పదవుల తీసుకోవడంలో పాటు.. ప్రజల హృదయాల్లో నిలిచేలా, రైతుల మేలుకోసం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ సభ్యులు పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. కరిముల్లా వ్యక్తిత్వం.. నాయకత్వ లక్షణాలే ఆయనకు గుర్తింపునిచ్చాయి, పిల్లికోటి పులిలా గత పాలకులు దుర్మార్గాలపై పోరాడాడు : ప్రత్తిపాటిటీడీపీ కరిముల్లా వ్యక్తిత్వం.. నాయకత్వ లక్షణాలు.. అందరినీ కలుపుకుపోయే మంచితనం పరిగణనలోకి తీసుకున్నాకే పార్టీ అధినాయకత్వం ఆశీస్సులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు కృష్ణదేవరాయలు, తాను చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా ఆయన్ని ఎంపిక చేశామని, తెలుగుదేశం పార్టీ తనదన్న ధృఢచిత్తం.. నమ్మకంతో పార్టీకోసం కరిముల్లా సమర్థవంతంగా పనిచేశాడని ప్రత్తిపాటి కొనియాడారు. వైస్ ఛైర్మన్ గా ఎన్నిక కాబడిన పిల్లి కోటేశ్వరరావు.. గత పాలకుల దుర్మార్గాలు, అవినీతిపై పులిలా పోరాడాడని, ముక్కూ.. ముఖం తెలియని మాజీ అవినీతి మంత్రి తనను ఎంతగా ఇబ్బందిపెట్టినా పిల్లి కోటి ధైర్యంగా నిలబడ్డాడన్నారు.రాబోయే రోజుల్లో చంద్రబాబు రెట్టింపు సంక్షేమం.. మునుపెన్నడూ చూడని అభివృద్ధిని అందిస్తారు : ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలుముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిలో ప్రజలకు అందించిన సుపరిపాలన కంటే .. రాబోయే కాలంలో ప్రజలకు రెట్టింపు సంక్షేమాన్ని, మునుపెన్నడూ చూడని అభివృద్ధిని అందిస్తారని, ఆయన ఆలోచనలు..పనితీరుకు మనం ఎప్పుడూ అండగా నిలిస్తే చాలని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు.

### సూపర్ -6 ప్రజల మనసుల్లో నాటుకుంటే వైసీపీ ఎప్పటికీ వారికి చేరువ కాలేదు

ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన స్త్రీశక్తి పథకం (ఉచిత బస్సు ప్రయాణం) తమ కాళ్లపై నిలబడి బతికే ఎంతో మంది మహిళలకు ఉపకరిస్తుందని, పథకాన్ని దుర్వినియోగం చేసే వారికంటే, సద్వినియోగపరుచుకునేవారే ఎక్కువ ఉన్నారని ఎంపీ చెప్పారు. పథకం ప్రవేశపెట్టారన్న ఉత్సాహంతో మహిళలు పుణ్యక్షేత్రాలకు, ఇతర ప్రదేశాలకు తిరగడమనేది ఎక్కువకాలం కొనసాగదన్నారు. సూపర్ -6 పథకాలు ప్రజల మనసుల్లో నాటుకుంటే వైసీపీ ఎంతగా ప్రయత్నించినా వారికి చేరువ కాలేదని ఎంపీ తేల్చిచెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పనితీరుపై ప్రజలమధ్య సమర్థవంతమైన వాదనలు చేయాలన్నారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ గా ఎంపికైన కరిముల్లా.. పిల్లికోటేశ్వరరావు సహా మొత్తం పాలకవర్గసభ్యులు తమకు అప్పగించిన పదవులతో పార్టీకి.. ప్రజలకు, ప్రభుత్వానికి మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఎంపీ కృష్ణదేవరాయలు సూచించారు. మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కృష్ణదేవరాయలు సూచించారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని స్థలాన్ని పాలకవర్గం ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి శశికుమార్, నాయకులు శివనాగేశ్వరరావు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి, జనసేన, బీజేపీ పార్టీలలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ నుంచి స్కూటర్ వరకు!

**మెప్మా సహకారం, ర్యాపిడో చొరవతో ఉపాధి పొందిన 1003 మహిళలు**

**తొమ్మిది నగరాల్లో సేవలు.. 3 నెలల్లో రూ.35 లక్షల ఆదాయం**

**మహిళా సాధికారతే ప్రాధాన్యమన్న మంత్రి నారా లోకేష్**




అక్షర విజేత మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ మహిళలు సరికొత్త మార్గంలో పయనిస్తున్నారు. మెప్మా సహకారంతో స్వయం ఉపాధి పొందుతూ వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. చేతిలోని స్మార్ట్ ఫోన్ ఉపయోగిస్తూ, ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుతూ సొంతంగా సంపాదిస్తున్నారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు తదితర నగరాల్లో మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా సొంత కాళ్లపై నిలబడేందుకు ర్యాపిడో ద్వారా కుటుంబానికి అదనపు ఆదాయం సమకూర్చుకుంటున్నారు.

### 'ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త' స్ఫూర్తి

మహిళల స్వయం ఉపాధికి తొలి అడుగు ఈ ఏడాది మార్చి 8న, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పడింది. అదే రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడంతో మొదలైంది. ముఖ్యమంత్రి మానస పుత్రికగా ప్రారంభించిన "ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త" కింద మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్ (మెప్మా) సంస్థ ర్యాపిడో ద్వారా మహిళలకు ఎలక్ట్రిక్ వాహనాలు అందించింది. అందులో భాగంగా తొలి దశలో తొమ్మిది పట్టణాల్లో 1000 మంది లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించారు. వీటిలో విశాఖపట్నంలో 400 వాహనాలు , విజయవాడలో 400, నెల్లూరు, గుంటూరులో 50 చొప్పున, కర్నూలు, తిరుపతి, కాకినాడ, రాజమండ్రిలో 25 వాహనాలు చొప్పున మహిళలకు అందజేశారు. వీటిలో 760 ఎలక్ట్రిక్ టూ-వీలర్లు కాగా, 240 ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు ఉన్నాయి.

### డ్వాక్రా, మెప్మా సహకారంతో..

ఈ వాహనాలు కొనుగోలు చేసేందుకు అవసరమైన బ్యాంకు రుణాలు డ్వాక్రా సంఘాల మహిళల పేర్లతో మంజూరయ్యాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వారి కుటుంబ సభ్యులు వాహనం నడిపేందుకు అవకాశం కల్పించారు. ఇందుకోసం అవసరమైన ప్రాజెక్ట్ రిపోర్టులను మెప్మా సిద్ధం చేసి, జాతీయ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేలా సహకారం అందించింది. ఈ క్రమంలో ర్యాపిడో సైతం మహిళలకు సాధికారతనందించడంలో భాగస్వామ్యం కావడం విశేషం. కొత్తగా చేరిన వారికి ప్లాట్‌ఫామ్ ఫీజులో మూడు నుంచి నాలుగు నెలల మినహాయింపు ఇచ్చారు. అలాగే తొలి సంవత్సరం టూ-వీలర్, త్రీ-వీలర్ యజమానులకు నెలకు వెయ్యి రూపాయల ఈఎంఐ మొత్తాన్ని సాయంగా అందించారు. దీంతో ర్యాపిడో నడపడం ప్రారంభించిన గృహిణులకు తొలి రోజు నుంచే ఆదాయం ప్రారంభమైంది. అలాగే ఈఎంఐ, ఇంధన భారం కూడా తగ్గింది. దీనిలో భాగంగా ఇప్పటివరకు 1003 కుటుంబాలు లబ్ధి పొందగా, వారిలో 688 మంది ర్యాపిడోలో నమోదు అయ్యారు.

### మహిళల విజయగాథలు

విజయవాడకు చెందిన వడ్లపూడి గ్లోరీ మంజు మార్చిలో ప్రభుత్వ సబ్సిడీతో స్కూటర్ కొనుగోలు చేసి ర్యాపిడో నడపడం ప్రారంభించారు. ప్రస్తుతం నెలకు పది వేల వరకు సంపాదిస్తున్నారు. "ఇంటిపనులు పూర్తి చేసిన తర్వాత కొద్ది గంటలు ర్యాపిడో నడిపి వాహనం ఈఎంఐ మొత్తాన్ని చెల్లిస్తున్నాను. అలాగే కొంత సొమ్మును పొదుపు చేస్తున్నాను. సొంత కాళ్లపై నిలబడటం ద్వారా వస్తున్న ఆదాయం కన్నా ఆర్థిక స్వాతంత్ర్యం లభించడంతో సంతోషం అనిపిస్తోంద"ని మంజు చెబుతున్నారు.విజయవాడలోని కండ్రిక ప్రాంతానికి చెందిన మాధవి తన భర్తకు పక్షవాతం రావడంతో కుటుంబ బాధ్యతలను తాను స్వీకరించారు. "ఎస్సీ వర్గానికి చెందిన నేను బ్రహ్మానందరెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్నాను. ఆయనకు పక్షవాతం వచ్చిన తర్వాత ప్రభుత్వం ఇచ్చే రూ. 6,000 దివ్యాంగ పెన్షన్ మందులకు సరిపోతోంది. ఈ సమయంలో మెప్మా ద్వారా రుణం పొంది ఆక్టివా టూ-వీలర్ కొన్నాను. ర్యాపిడో వాహనం నడుపుతూ నెలకు రూ.12 వేల వరకూ సంపాదిస్తున్నాను. ఈఎంఐ చెల్లించడంతోపాటు ఇంటిని నడపడానికి ఆ ఆదాయం తోడ్పడుతోంద"ని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడకు చెందిన 45 ఏళ్ల బాడిస భవాని భర్త అనారోగ్యం బారిన పడటంతో ఇంటికే పరిమితమయ్యారు. ఇంటి బాధ్యతను తలకెత్తుకున్న భవాని ఆదాయం సంపాదించాలని ఆలోచించారు. అదే సమయంలో మెప్మా అందిస్తున్న సహాయం గురించి తెలుసుకుని, అధికారుల సహకారంతో రూ.1.20 లక్షల విలువైన ఈ-స్కూటర్ కొనుగోలు చేసి ర్యాపిడోలో చేరారు. ప్రస్తుతం రోజుకు రూ. 500 నుంచి రూ. 700 వరకు సంపాదిస్తున్నానని ఇప్పుడు కుటుంబ పోషణ అనేది తనకు సమస్యే కాదని ఆనందంగా చెబుతున్నారు.

### ప్రభుత్వ సహకారంతో..

మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎలక్ట్రిక్ స్కూటర్‌లకు రూ. 12,300 నుంచి ఆటోలకు రూ.36,000 వరకు సబ్సిడీ అందిస్తోంది. మరోవైపు ప్రభుత్వ చొరవకు తమ వంతు సహాయంగా ర్యాపిడో ఈఎంఐ విషయంలో ఫీజు మినహాయింపునిచ్చింది. ఈ వాహనాలన్నీ ఎలక్ట్రిక్ కావడంతో ఇంధన వ్యయం గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ర్యాపిడో నడుపుతున్న మహిళలు నెలకు సుమారు రూ. 13 నుంచి 16 వేల వరకు ఆదాయం ఆర్జిస్తున్నారు.

### మూడు నెలల్లో 45 వేల రైడ్లు..

మెప్మా సహకారంతో ర్యాపిడో నడుపుతున్న మహిళా డ్రైవర్లు కేవలం మూడు నెలల్లో (మే, జూన్, జూలై) రికార్డు స్థాయిలో 45 వేల రైడ్లు పూర్తి చేశారు. మొత్తంగా రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. మహిళల విజయగాథల స్ఫూర్తితో రాబోయే ఏడాదిలో మరో 4 వేల 800 మందికి ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసింది.

### ఇది ఆరంభం మాత్రమేనన్న మంత్రి లోకేష్

మహిళలు సాధికారత సాధించాలనేది ప్రభుత్వ ఆలోచన అని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళా రిజర్వేషన్లను ప్రవేశపెట్టడంతోపాటు, అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ర్యాపిడోతో కలిసి రాష్ట్రంలో 1000 మందికి పైగా మహిళలు స్వీయ ఉపాధి సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరింత చేస్తామని మంత్రి నారా లోకేష్ వివరించారు.

## పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గా నడికుడి వెంకటేశ్వరావు



అక్షరవిజేత, పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్.అండ్.బి బంగ్లా నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య, చిత్తూరు హైపవర్ కమిటీ సభ్యులు కంచర్ల దేవరాజు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నడికుడి వెంకటేశ్వరావు ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో కుమ్మర్లు చాలా వెనుకబడి ఉన్నారని వారిని సామజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కుమ్మర శాలివాహన సంఘంలో పనిచేసిన వ్యక్తి,కులస్తులతో ఉన్నా అపార సత్సంబంధాలు కలిగిన వ్యక్తి నడికుడి వెంకటేశ్వరావు ను ఈ జిల్లాకి అధ్యక్షులుగా చేస్తే బాగుంటుందనే ఆలోచనతో జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని.ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్లలో, జిల్లాల్లో,నియోజకవర్గలలో,మండలాల్లో పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ కుమ్మర్ల సమస్యలపై పోరాతూ కుమ్మర్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ నన్ను నమ్మి పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కు అధ్యక్షులుగా



నియమించిన రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా జిల్లాలో ఉన్నా ఏడు నియోజకవర్గలు తిరిగి కుమ్మర్ల సమస్యలు తెలిస్కొని వాటిని పరిష్కరించే విధంగా చేస్తానని తెలిపారు.రానున్న రోజుల్లో జిల్లాలో ఉన్నా ఏడు నియోజకవర్గలలో, మండలాల్లో పూర్తిస్తాయి కమిటీలు వేసి పల్నాడు జిల్లా కుమ్మర్ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కుమ్మర్ల ఐక్యతను చాటుతనని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుర్తి వెంకట శివన్నారాయణ,ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు, కార్యనిర్వాహన కార్యదర్శి బాపనపల్లి శివరాం, కోటప్పకొండ శాలివాహన సత్రం అధ్యక్షులు దొంతుల రంగయ్య,ప్రధాన కార్యదర్శి నవులూరి యలమంద, పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం పెద్దలు,ఏడు నియోజకవర్గాల, మండలాల,గ్రామాల నుంచి కుమ్మర శాలివాహన సంఘం పెద్దలు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలను విధిగా పాటించాలి

**ప్రజలకు అసౌకర్యం కలగకుండా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి.**

**నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు.**

**మంగళగిరి పట్టణ సీఐ వీరాస్వామి హెచ్చరిక**



అక్షర విజేత మంగళగిరి : వినాయక చవితి పర్వదినము నేపథ్యంలో మంగళగిరి పట్టణంలో గణేష్ ఉత్సవ నిర్వహణ మండపాల వద్ద నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రిసిటీ నిబంధనలను విధిగా పాటించాలని మంగళగిరి పట్టణ సీఐ వీరా స్వామి సూచించారు. ఇందులో భాగంగా ఇసుక బస్తాలను, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోమవారం ఉదయం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ, మండపాలు ఏర్పాటు చేసే వారు స్థల యజమానుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. వారికి నిర్దేశించిన సమయంలో మాత్రమే గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ మండపాల వద్ద మద్యం సేవించి ఎవరైనా హడావుడి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. గణేష్ మండపాల వద్ద పేకాట ఆడటం అల్లర్లకు దిగటం స్థానికులకు అసౌకర్యాన్ని కలిగించటం ట్రాఫిక్ సమస్యను సృష్టించటం వంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. గణేష్ మండపాల వద్ద నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో అనుమానిత వ్యక్తులు సంకరిస్తే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. మండపాల వద్ద బాణాసంచా పేలుళ్లు, డిజె శబ్దాలకు అనుమతి లేదన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. పోలీసుల నిబంధనాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ వీరాస్వామి హెచ్చరించారు.

# రెండు తెలుగు రాష్ట్రాలలో కృష్ణుడి రూపంలో ఉన్న విగ్రహాల తొలగింపుకు న్యాయపోరాటం

**-శ్రీకృష్ణుని రూపంలోని ఎన్టీఆర్ విగ్రహం తొలగించే విషయంలో సహకరించిన మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు**

**-బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్**

అక్షర విజేత మంగళగిరి: గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులో శ్రీకృష్ణుడి రూపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించడానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్, నిర్వాహకులు, గ్రామస్తులకు, ఈ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్పందించిన హిందూ సంఘాలు, బిసి సంఘాల ప్రతినిధులకు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన మంగళగిరిలోని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తక్కెళ్లపాడులో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసుకున్న హిందూ సంఘాలు, యాదవ సంఘాలు పెద్ద ఎత్తున వ్యతిరేకించాయన్నారు. తాను కూడా తక్కెళ్లపాడుకు వెళ్లి విగ్రహం ఏర్పాటు చేయవద్దని నిర్వాహకులకు చెప్పి వస్తే... విగ్రహం పెట్టబోమని ప్రకటించి మళ్లీ రాత్రికి రాత్రే విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీంతో తాను విశాఖపట్నం నుంచి ఛలో తక్కెళ్లపాడుకు.పిలుపునిచ్చానన్నారు. దీంతో వివాదాన్ని గుర్తించిన మంత్రి నారా లోకేష్ జోక్యంతో నిర్వాహకులు బేషజాలకు పోకుండా శ్రీకృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించి, ఎన్టీఆర్ రూపంలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. వారందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.వివాదాస్పద ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించిన తనపై కొందరు బెదిరింపులకు దిగుతున్నారని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు పెడతామని, కుట్ర చేస్తామని బెదిరిస్తున్నారని, అలాంటి ఉడత బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. గతంలో తన ఇంటిపై దాడి చేసిన అల్లరిమూకల పరిస్థితి ఏమైందో ఒక్కసారి గుర్తుతెచ్చుకోవాలన్నారు. మంగళగిరి పార్టీ ఆఫీసుకు వస్తామని కొందరు తనను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని వాటన్నిటికీ బెదిరే ప్రసక్తే లేదన్నారు. కొందరు పనిగట్టుకొని శ్రీకృష్ణుడిని అవమానించే విధంగా మాట్లాడుతున్నారనిరామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకృష్ణుడు ఎలా ఉంటాడో తెలుసా? అని... రామారావు వల్లే శ్రీకృష్ణుడికి ప్రాచుర్యం వచ్చిందనే అర్థం వచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడుతున్నారన్నారు. అలా మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవుళ్ల రూపంలో నటుల విగ్రహాల ఏర్పాటు చేసే సంస్కృతి నశించాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. ఇప్పుడు శ్రీకృష్ణుడు రూపంలో ఎన్టీఆర్ విగ్రహాలు పెట్టాలని ప్రయత్నించినట్టుగానే, శివుడి రూపంలో చిరంజీవిని, అమ్మవారి రూపంలో రమ్యకృష్ణ విగ్రహాలను ప్రతిష్టించినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఎద్దేవా చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ విష సంస్కృతి నశించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గతంలో శ్రీకృష్ణుడు రూపంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు రామచంద్రయాదవ్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఆ విగ్రహాల తొలగింపుకు త్వరలోనే కోర్టులను ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామన్నారు. రామారావు విగ్రహాల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, మనోభావాలను కించ పరిచేలా ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి మాత్రం లేదన్నారు. ఇక కరేడు రైతులకు మద్దతుగా తాను వెళ్తే అడుడుగునా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరేడు ఉద్యమానికి బిసివై పార్టీ అండగా ఉంటుందని, రైతుల నుంచి ఒక్క సెంటు భూమి తీసుకున్నా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రామచంద్రయాదవ్ హెచ్చరించారు. వైసిపి పార్టీ వారిని టిడిపి సభ్యత్వం గా తప్పుగా నమోదు చేసిన వారిని టిడిపి పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి....

కొణిజర్ల గ్రామ సర్పంచ్ నూజివీటి జయశ్రీ .

అక్షరవిజేత.,లింగపాలెం:-

లింగపాలెం మండలం లోని కొణిజర్ల గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నూజివీటి జయశ్రీనైన నన్ను టిడిపి సభ్యత్వ కార్డు తీసుకున్నట్లుగా ముద్రించి పంపిణీ చేయడం సరికాదని సర్పంచ్ జయశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం గ్రామ ప్రథమ పౌరురాలునైన నాపై ఇలాంటి అర్ద రహితంగా, తప్పుడు సభ్యత్వ కార్డులు సృష్టించి నాపై దుష్ప్రచారం చేయడం తగదని మీడియా ముఖంగా తెలియజేశారు. పార్టీకి చెందిన ఒక వ్యక్తి సభ్యత్వ కార్డుల యాక్సెస్ తీసుకొని తనకు నచ్చిన వారిని, నచ్చని వారిని పార్టీ సభ్యత కార్డుల రుసుం చెల్లించి పార్టీకి చెందని వారిని కూడా నమోదు చేశారని ఆమె తెలియజేశారు. పగలు టీడీపీ నాయకులతో, రాత్రి వైసీపీ పార్టీ నాయకులుతో స్నేహం చేసేవారిపై టీడీపీ మండల పార్టీ కూడా ఒకింత ద్రుష్టి సారిస్తే పార్టీకి మంచిదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నిమ్మ ఆకులను ఇలా వాడితే ఎన్నో ప్రయోజనాలు.. ఏయే వ్యాధులకు పనిచేస్తాయంటే..?



నిమ్మకాయలనువాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. నిమ్మకాయలను వాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. కొందరు గోరు వెచ్చని నీటిలో కలిపి సేవిస్తుంటారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మరసం మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎంతో పురాతన కాలం నుంచే నిమ్మకాయలను ఆహారంగా, ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అనేక సంప్రదాయ వైద్య విధానాల్లోనూ నిమ్మకాయలను వాడుతారు. అయితే కేవలం నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి వ్యాధులను తగ్గిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. నిమ్మ ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**చక్కని నిద్రకు..**

నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిమ్మ ఆకుల టీలో అల్లం రసం కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మెదడు ప్రశాంతంగా మారుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ ఆకుల టీని సేవిస్తుంటే నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. టెన్షన్ మొత్తం తగ్గిపోయి ప్రశాంతంగా మారుతారు. అలసట, నీరసం తగ్గిపోతాయి.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. నిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన టీని రోజుకు 2 సార్లు తాగుతుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఆ ఆకుల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు తగ్గిపోతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**ఇలా వాడాలి..**

నిమ్మ ఆకులు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని చెట్టు నుంచి తెంపిన తరువాత శుభ్రంగా కడగాలి. లేదంటే ఆకులపై ఉండే కృత్రిమ ఎరువులు, క్రిమి సంహారక మందుల తాలూకు అవశేషాలు మన శరీరంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతిలో పె సేకరించిన ఆకులను వాడితే మంచిది. కొందరికి సిట్రస్ అలర్జీ ఉంటుంది. అలాంటి వారు నిమ్మ ఆకులను ఉపయోగించకూడదు. గర్భిణీలు, వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. నిమ్మ ఆకులతో తయారు చేసిన నీళ్లను స్నానం చేసే నీటిలో పోసి ఆ నీటితో స్నానం చేస్తే శరీరం తాజాగా మారుతుంది. చెమట వాసన రాకుండా ఉంటుంది. నిమ్మ ఆకులను పేస్ట్లా చేసి అందులో కొద్దిగా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసికాసేపుఅయ్యాకకడిగేయాలి.ఇలాచేస్తుంటేముఖంని గారి ఒపునుసంతరించుకు ంటు ంది. నిమ్మ ఆకుల పేస్ట్లో పెరుగు కలిపి జుట్టుకు రాస్తుంటే జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా నిమ్మ ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు

# నాలుక పగలకుండా ఉండాలంటే పైనాపిల్ పండ్లను అసలు ఎలా తినాలి..?



వీటితో కలిగే లాభాలు ఏమిటి..? పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అందుకనే ఈ పండ్లను నేరుగా తినేందుకు ఇష్టపడరు. పైనాపిల్ పండ్లలో బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను జీర్ణం చేస్తుంది. అందుకనే ఈ పండ్లను తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే ఈ పండ్ల ముక్కలపై కాస్త ఉప్పు చల్లి తినాలి. లేదా పైనాపిల్ ముక్కలను పెనంపై కాస్త వేయించి రోస్ట్లా చేసి తినాలి. దీంతో బ్రొమెలెయిన్ ప్రభావం తగ్గుతుంది. నాలుక పగలదు. ఇక పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**నాన్ వెజ్ సులభంగా జీర్ణం..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు సహాయం చేస్తుంది. ముఖ్యంగా ప్రోటీన్లను త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అందువల్ల నాన్ వెజ్ వంటి ఆహారాలను తింటే సులభంగా జీర్ణం అయ్యేందుకు గాను పైనాపిల్ ముక్కలను తినాలి. ఈ పండ్లను తింటే అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఏర్పడకుండా ఉంటాయి. పైనాపిల్ పండ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవాలంటే పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. పైనాపిల్ పండ్లలో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. ఎముకలు దృఢంగా మారేలా చూస్తుంది. పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే చాలు మనకు రోజుకు కావల్సిన మాంగనీస్ లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో విటమిన్ సితోపాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

పైనాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. అయితే పైనాపిల్ పండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ రోజుకు ఒక కప్పుకు మించి తినరాదు. తింటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ పడదు. వికారం, వాంతులను కలగజేసే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు కూడా ఈ పండ్లను తినకూడదు

# ఈ సీజన్లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?



వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వికారం, జీర్ణ సమస్యలకు..అల్లం టీని తాగడం వల్ల వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి.

# మతిమరుపు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుందా..? అయితే ఈ ఆహారాలను రోజూ తినండి..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. ఇది తీవ్రతరం అయితే అల్జీమర్స్కు దారి తీస్తుంది. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నప్పటికీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారు. మెదడు పనితీరు మందగించినట్లు అనిపిస్తుంది. దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. అలాంటి వారు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. మతిమరుపు అనేది పలు రకాల కారణాల వల్ల వస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్ల లోపం ఉంటే ఈ సమస్య ఎదురవుతుంది. అందుకు గాను కొన్ని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందా

**.చేపలు..**

చేపలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే డోకోసాహెగ్జాఇనోయిక్ యాసిడ్ (డీహెచ్ఏ) కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థ కణాలు ఉత్తేజితం అవుతాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటుంటే మతిమరుపు సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మనకు అనేక రకాల బెర్రీ పండ్లు సైతం అందుబాటులో ఉన్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్బెర్రీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో మెదడు కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. మెదడు కణాలు ఉత్తేజితం చెంది ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల మెదడు చురుగ్గా మారుతుంది. మతిమరుపు తగ్గుతుంది.

**ఆకుకూరలు..**

ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను మెదడుకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. పాలకూర ఈ జాబితాలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందులో విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా పనిచేసేలా చేస్తాయి. మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్, మెగ్నిషియం, కాపర్, ఐరన్ వంటి పోషకాలు నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మతిమరుపు సమస్య తగ్గేలా చేస్తాయి.

**కోడిగుడ్డు..**

రోజూ ఒక కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎలాంటి రోగాలు రావని వైద్యులు చెబుతుంటారు. అయితే రోజుకు ఒక గుడ్డును తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్గా పనిచేస్తుంది. కోడిగుడ్లలో కోలిన్ ఉంటుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్మిటర్ను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుడ్లలో ఉండే విటమిన్లు బి6, బి12, ఫోలేట్ వయస్సు మీద పడడం వల్ల మెదడు కణాలు క్షీణించే రేటును తగ్గిస్తాయి. దీంతో మెదడు ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అయితే కోడిగుడ్డులో ఉండే పచ్చని సొనను తింటేనే ఈ లాభాలు కలుగుతాయి. అలాగే పసుపు కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పసుపు కలిపిన పాలను తాగుతుంటే మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెదడు కణాలు నిర్మాణమవుతాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా పలు ఆహారాలను తరచూ తీసుకుంటుంటే మతిమరుపు సమస్యను తగ్గించుకోవచ్చు

# అసలు మునగాకులను ఎలా తినాలి..? వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..**

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..**

మీరు తినే సలాడ్స్లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..**

క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..?
## జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

### జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

### ఆముదం..

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

# క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్‌ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్‌క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.
ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్‌ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**


క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్‌ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.



**డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులు**

డ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు కనిపిస్తున్నాయి.

# వంతారా ఎంతో వింతేరా..!


















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ా%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# వర్చువల్ భ్రాంతి వాస్తవానికి అశాంతి



లైక్‌లే నిజాలు అనుకుంటున్నారా? కామెంట్లే కొలమానాలుగా భావిస్తున్నారా? రోజుకో డీపీ మార్చుకుంటూ%ా% వర్చువల్ ఇమేజ్‌ను పెంచుకుంటూ పోతున్నారా? ఇలాంటి లక్షణాలు ఉన్నాయంటే.. మీరు బిల్డప్ బుల్లెమ్మలే! డిజిటల్ చట్రంలో ఇరుక్కుపోతే ఎప్పుడో ఫేక్ అయిపోతారు జాగ్రత్త!! ఈ తరం యువతీయువకుల్లో ఈ ఫేక్ ఐడెంటిటీ భావన వారికి తెలియకుండానే ముదిరిపోతున్నదట! లేనివి ఉన్నట్టుగా ఊహించుకుంటూ, తమ వాస్తవ పరిస్థితిని అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోతున్నారట. వర్చువల్ లైఫ్, రియల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయలేక మనోవ్యథకు గురువుతున్నారట!! శ్రావ్య కాస్త బొద్దుగా ఉంటుంది. ముద్దుగానే ఉంటుంది. కానీ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో మాత్రం స్లిమ్‌గా, హాట్‌గా కనిపించే పిక్‌లు పెడుతుంది. వాటికొచ్చే లైక్‌లు, కామెంట్లు చూసుకొని మురిసిపోతుంది. వర్చువల్ ఇమేజ్ కోసం సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, నిజమేంటో ఆమెకు తెలుసు. ఆ నిజం ఆమెను ఒత్తిడికి గురిచేస్తున్నది!! విశాల్ మధ్యతరగతి అబ్బాయి. ఒకరోజు ఫ్రెండ్ బైక్ మీద ట్కస్టైల్‌గా రేబాన్ కళ్లజోడు పెట్టుకుని తీసుకున్న సెల్ఫీ ప్రొఫైల్ పిక్‌గా పెట్టాడు. ఏఐ ఎడిటింగ్స్‌తో సాదాసీదా బాడీకి ఫిట్‌నెస్ కూడా అద్దాడు. హీరోలా కనిపించేసరికి విపరీతంగా లైక్‌లు వచ్చిపడ్డాయి. అమాంతంగా వచ్చిన స్టార్‌డమ్‌ను ఎంజాయ్ చేయాలనుకున్నాడు. ఫ్రెండ్స్‌తో షాపింగ్ మాల్స్ చుట్టేస్తూ, కారులో విహరిస్తూ.. దిగిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ పోయాడు. ఫాలోవర్లూ పెరిగారు. కానీ, అతను పెట్టుకున్న కళ్లజోడు, తిరుగుతున్న కారు.. ఇవేవీ తనవి కావు. కానీ, సోషల్ మీడియాలో చూసేవారంతా విశాల్ రేంజ్ వేరని ఫిక్సయ్యారు. అంతేకాదు, తనని కూడా అలా ఫిక్సయ్యేలా భ్రమ కల్పించారు. కానీ, విశాల్ మనసులో ఏదో ఒక మూల తెలియని అశాంతి. దీంతో తను ఇష్టంగా తొక్కే సైకిల్‌తో సెల్ఫీ తీసుకోలేని పరిస్థితికి వచ్చేశాడు. వర్చువల్ ప్రపంచంలో విహరిస్తున్న యువతీయువకులు కూడా అచ్చం శ్రావ్య, విశాల్ లాగానే ప్రవర్తిస్తున్నారు. ఫేక్ ఐడెంటిటీని మాస్క్‌లా తగిలించుకొని సోషల్ దునియాను దున్నేస్తున్నామని భావిస్తున్నారు. ముఖ్యంగా యువతులు ఈ డిజిటల్ అట్రాక్షన్స్‌కు ఎక్కువగా గురవుతున్నారని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. తమను తాము ఓ బ్రాండ్‌గా ప్రొజెక్ట్ చేసుకోవాలనే తపనే.. చాలామంది అమ్మాయిలను సోషల్ లైఫ్‌కు దగ్గర చేస్తున్నదని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవ ప్రపంచంలో ఒకలా, సోషల్ మీడియాలో మరొకలా వ్యవహరిస్తూ.. ఒక్కరిలోనే ఇద్దరు ఉంటున్నారు. మీలోనూ ఆ ఇద్దరు ఉన్నారా? సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలని చాలామంది ఆరాటం. బయట ఎలా ఉన్నా.. ఎఫ్‌బీ, ఇన్‌స్టాల్లో ఆదర్శభావాలను వల్లిస్తుంటారు. ఎక్కడో బ్రౌజింగ్‌లో కనిపించిన కొటేషన్లను స్టేటస్‌గా పెట్టేసి గొప్పగా ఫీలవుతారు. దాన్ని ఎంతమంది చూశారు, ఎవరెలా రెస్పాండ్ అయ్యారు అని తరచూ చెక్ చేసుకుంటూ ఉంటారు. నాలుగు లైక్‌లు రాగానే నెట్టింట్లో అందరూ తమనే ఫాలో అవుతున్నారని ఊహించుకుంటారు. కానీ నిజ జీవితానికి వచ్చేసరికి ఆ కొటేషన్‌లో చెప్పిన ఆదర్శభావాలు పాటిస్తున్నామా అన్న ప్రశ్న ఉదయించగానే మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. ఈ క్రమంలో డిజిటల్ ప్రపంచంలో సంపాదించుకున్న డమ్మీ ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటారు కానీ, తమ రియల్ లైఫ్‌ను అంగీకరించలేరు.

### పరిధి దాటొద్దు

వాస్తవ ప్రపంచంలో అయినా.. సోషల్ వరల్డ్ లో అయినా.. స్థిమితంగా ఉండటం అవసరం. పదే పదే డీపీ మార్చేయడం, అదేపనిగా స్టేటస్ చెక్ చేయడం.. లాంటి వైఖరులు సోషల్‌లైఫ్‌లో మీరు స్థిరంగా లేరన్న దానికి సంకేతంగా భావించాలి. ఎవరిదో బెంజి కారు పార్క్ చేసి ఉంటే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు కొందరు. దానికొచ్చే లైక్‌లు, కామెంట్లతో ఎంజాయ్ చేస్తారు. ఈ ఆర్భాటం మీ జీవితాన్ని అగాథంలోకి నెట్టే ప్రమాదం ఉంది. లేనిది ఉన్నట్టుగా చూపించాలనుకోవడం ప్రమాదకరం. వర్చువల్ లైఫ్‌ను ఆస్వాదించడం మొదలైతే.. వాస్తవ జీవితంలోకి రావడానికి ధైర్యం సరిపోదు. ఎందుకంటే.. రకరకరాల ఫిల్టర్లు, కెమెరా ఆప్షన్లు వాడి మీ అసలు ముఖాన్ని చెరిపేశారు. మీ ఫాలోవర్లు మీ వాస్తవ రూపం చూడాలనుకుంటే మీరెలా స్పందిస్తారు? ఆ పరిస్థితే వస్తే ఫేస్ చేయగలరా? ఆ ఒత్తిడిని తట్టుకోగలరా? మీరో బ్రాండ్ అవ్వడం అంటే.. మీదైన ప్రత్యేకతను చాటుకోవాలి. అంతేకానీ, అరువు తెచ్చుకున్న అందాలను అద్దుకొని మురిసిపోవడం కాదు! మీకున్న టాలెంట్‌తో సోషల్ వేదికల్లో పరిచయమవ్వండి. నిజాయతీగా ప్రయత్నిస్తే ఎప్పటికైనా మీరు ఆశించిన సెలెబ్రిటీ హోదా దక్కుతుంది. మరో మాట పనివేళల్లో, ఆఫీస్ కంప్యూటర్స్‌లో సోషల్ మీడియా సర్వీసులను యాక్సెస్ చేయొద్దు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లే పరమావధిగా ఏది పడితే అది షేర్ చేయొద్దు. ఓ పరిధి మేరకే విషయాలను పంచుకోవాలన్న విషయాన్ని గ్రహించాలి. వర్చువల్‌లో ధరించిన ఫేక్ ముసుగు.. రియల్ వరల్డ్‌లో మీ ఇమేజ్‌ని అమాంతం నేలకు దించేస్తుందని మర్చిపోవద్దు.

### ఎడిటింగ్ మాయ కొంత

సోషల్ మీడియా మయసభను మించిన మాయా ప్రపంచం! కృత్రిమ మేధకు దత్త సంతతిలా పుట్టుకొచ్చిన ఎడిటింగ్ ఫీచర్లు అస్త్రాలుగా చాలామంది రకరకాల గిమ్మిక్కులు చేస్తున్నారు. ఫేక్ పోస్టింగులు పెడుతున్నారు. లావుగా ఉన్నవాళ్లు మెరుపుతీగలా కనిపించేలా మాయ చేస్తున్నారు. బానపొట్టతో ఉన్న పురుషుడి ఫొటో ఏఐ సాయంతో సిక్స్‌ప్యాక్‌లోకి మారిపోతున్నది. వీటిని ఫాలో అయ్యేవారు ఆ క్షణం మురిసిపోయి లైక్ కొట్టి ఊరుకుంటారు. అక్కడితో వాళ్ల పాత్ర ముగిసిపోతుంది. ఆ లైక్‌ల ప్రభావంతో ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు కొందరు. అయితే ఈ ఫేక్ ఎన్నోరోజులు నిలబడదు. సోషల్ మీడియా అకౌంట్‌లో ఉన్న మీరు.. అసలైన మీరు కాదని ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ, ఏదో ఒకరోజు.. 'అది నేను కాదు!' అన్న నిజాన్ని మీరు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు మనసు, మెదడూ రెండూ ప్రశ్నిస్తాయి. మీరు 'ఒక్కరా? ఇద్దరా?', 'నీ నిజ స్వరూపం ఏది?' అని. అప్పటికైనా వాస్తవం గుర్తించగలిగితే ఫర్వాలేదు. ఇంకా భ్రమల్లోనే ఉంటామంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే!

# స్పోర్ట్స్

## 16మ్యాచ్‌ల్లోనే 100వికెట్లు- 129ఏళ్లుగా ఎవ్వరూ బద్దలు కొట్టలేని రికార్డ్ ఏంటో



### క్రికెట్ చరిత్రలో 129 ఏళ్లుగా ఇది అన్‌బ్రేకబుల్ రికార్డ్!

క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుత రికార్డులు నమోదయ్యాయి. కానీ వాటిలో కొన్ని మాత్రం ఎప్పటికీ చెరిగిపోని విధంగా ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో బలమైన ఫిట్‌నెస్, ఆధునిక టెక్నాలజీ, ఫ్లాట్ పిచ్‌లు ఉన్నా కూడా చెరగని పాత రికార్డులు కొన్ని ఉన్నాయి. అటువంటి అన్‌బ్రేకబుల్ రికార్డులలో ఒకటి కేవలం 16 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్లు తీసిన బౌలర్. ఈ రికార్డ్ 129 ఏళ్ల క్రితం నమోదైంది. ఇప్పటికీ అది ఎవరి చేతిలోనూ బ్రేక్ కాలేదు. ప్పట్లో క్రికెట్ ఇంకా అభివృద్ధి దశలో ఉంది. పిచ్‌లు కూడా ఈ రోజుల్లోలాగా బ్యాటర్?కు అనుకూలంగా కాకుండా, బౌలర్లకు సహకరించేలా ఉండేవి. కానీ ఆ కాలంలోనూ ఒక బౌలర్ తన బౌలింగ్ తో రికార్డులు బ్లాస్ట్ చేశాడు. ఎవరు ఎదురైనా ఆయన బంతిని ఆడటం అసాధ్యమని అప్పటి బ్యాటర్స్ చెప్పేవారు. అంతే కాకుండా స్వింగ్, స్పీడ్, అక్యూరసీ.. అంటూ ప్రత్యర్థి జట్టుకి ఊపిరి సలపనివ్వకుండా చేసేవారు. పిచ్ పరిస్థితులు ఎలా ఉన్నా, సూర్యుడు మండిపోతున్నా, చలికాలమా అన్నది పెద్దగా ప్రభావం చూపేది కాదు. ఒకసారి అతని చేతికి బంతి వస్తే వికెట్లు కూలిపోవడం ఖాయం. ముఖ్యంగా ఆ కాలంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి జట్లను వరుసగా దెబ్బతీయడం అతని బౌలింగ్ ప్రత్యేకత. ఇక అతను ఎవరు అనే వివరాల్లోకి వెళితే

జార్జ్ లోహ్మాన్

ఈ రికార్డును సాధించిన ఆటగాడు ఇంగ్లాండ్ లెజెండరీ ఫాస్ట్ బౌలర్ జార్జ్ లోహ్మాన్. అతను 19వ శతాబ్దంలోనే అత్యంత పవర్ఫుల్ బౌలర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆ కాలంలో ప్రధానంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లతో టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన లోహ్మాన్ తన స్వింగ్, అద్భుతమైన అక్యూరసీతో ఎదుటి బ్యాట్స్‌మెన్‌కు చుక్కలు చూపించేవారు. 1896లో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆడిన తన చివరి మ్యాచ్ వరకు అతని ఆటలో అదుపు తప్పకుండా బౌలింగ్ చేశారు. జట్టులో ఎవరు ఎలా ఉన్నా అతను మాత్రం పట్టు కోల్పోకుండా గెలిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జట్టు ఓడిపోయే పరిస్థితిలో కూడా తన బౌలింగ్ తో ఒక్కసారిగా మ్యాచ్ ను మలుపు తిప్పేవాడు.

కేవలం 16 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్లు

జార్జ్ లోహ్మాన్ టెస్ట్ కెరీర్ మొత్తం 18 మ్యాచ్‌లే ఆడారు. కానీ ఆ తక్కువ కాలంలోనే 100 వికెట్లను కేవలం 16వ మ్యాచ్‌కే చేరుకున్నారు. ఆయన బౌలింగ్ రికార్డులు వింటే ఇప్పటికీ ఆశ్చర్యం కలుగుతుంది. 18 టెస్టుల్లో 112 వికెట్లు పడగొట్టారు. ఆయన ఎకనామీ రేట్ 1.88 మాత్రమే. అంటే ప్రతి ఓవర్‌లో రెండుకంటే తక్కువ పరుగులు మాత్రమే ఇచ్చేవారు. అంతే కాకుండా 9 సార్లు ఫైవ్ వికెట్ హాల్, 5 సార్లు టెన్ వికెట్ హాల్ అందుకున్నారు.

బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్

అతడి కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ బౌలింగ్ 9/28. అంటే ఒక ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కేవలం 28 పరుగులకు తీసేశారు. ఇక ఒక టెస్ట్ మ్యాచ్‌లో బెస్ట్ ఫిగర్స్ 15/45. అంటే రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 15 వికెట్లు తీశారు. ఇవి నిజంగా పవర్ఫుల్ రికార్డులు. బ్యాటర్స్ ఎలాంటి పిచ్‌లోనైనా అతని బంతిని ఎదుర్కొలేకపోయారు

129 ఏళ్లుగా అన్‌బ్రేకబుల్ రికార్డ్

1896లో నమోదు అయిన ఈ రికార్డు నేటికీ చెరిగిపోలేదు. ఆధునిక యుగంలో బౌలర్లు ఎక్కువ ఫిట్‌గా ఉన్నా, టెక్నీకల్ గా శిక్షణ పొందినా, ఫ్లాట్ పిచ్‌లు, బ్యాట్స్‌మెన్ ప్రాధాన్యం కారణంగా ఇలాంటి రికార్డు అందుకోలేకపోతున్నారు. ఇప్పటివరకు ఎవ్వరూ 16 మ్యాచ్‌ల్లో 100 వికెట్ల రికార్డ్ ను చేరుకోలేకపోయారు. అందుకే ఇది క్రికెట్ చరిత్రలో అన్‌బ్రేకబుల్ రికార్డుగా నిలిచిపోయింది.

## డ్రీమ్ 11తో బీసీసీఐ కటీఫ్- ఫ్యూచర్‌లో కూడా నో ఛాన్స్?!




### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో వెలువడిన బీసీసీఐ నిర్ణయం

భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ %-% 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు.

### 2023లో కుదిరిన భారీ ఒప్పందం

బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు.

### ఆసియా కప్ ముందే కొత్త స్పాన్సర్ వెతుకులాట

రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది.

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో నిషేధం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం , అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి. ఈ చట్టంతోపాటు ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, ఆర్థిక లావాదేవీలకు కూడా నిషేధం విధించబడింది.

### ఈ-స్పోర్ట్స్‌కు చట్టబద్ధ గుర్తింపు

ప్రభుత్వం లక్ష్యం ఈ-స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడం. ఇంతకుముందు చట్టబద్ధ గుర్తింపు లేని ఈ రంగానికి ఇప్పుడు అధికారిక మద్దతు లభించనుంది. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-స్పోర్ట్స్ పోటీలకు సహకారం అందించనుంది. అదనంగా, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించనుంది.

### వ్యసనాలు, ఆర్థిక నష్టాల నివారణే లక్ష్యం

ఆన్‌లైన్ మనీ గేమింగ్ కారణంగా వ్యసనాలు, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుతో ఆ సమస్యలు నివారించవచ్చని నమ్ముతోంది. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో డ్రీమ్ 11%-%బీసీసీఐ ఒప్పందం రద్దు కాగా భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, టీమ్?ఇండియాకు టైటిల్ స్పాన్షర్‌గా వ్యవహరించబోమని డ్రీమ్ ఎలవన్ బీసీసీఐకు సమాచారం పంపినట్లు తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌ను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ చట్టం-2025ను తీసుకురావడంతో డ్రీమ్ ఎలవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రీమ్ ఎలవన్ భారత్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. 2023-26 మధ్య టీమిండియా ఆడే మ్యాచ్‌లకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు డ్రీమ్ ఎలవన్ బీసీసీఐతో 358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం నుంచి మధ్యలోనే వైదొలిగినా డ్రీమ్ ఎలవన్, బీసీసీఐకి భారీ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధిస్తే మధ్యలోనే తప్పుకునేలా ఒప్పందంలోని నిబంధనలు ఉండటమే అందుకు కారణం. ఐపీఎల్‌లో ఫాంటసీ పార్టనర్‌గా ఉన్న మై 11 సర్కిల్ కూడా తప్పుకునే అవకాశం ఉంది. ఏటా ఆ సంస్థ బీసీసీఐకి 125 కోట్లు చెలిస్తోంది.

# సినిమా చిత్రం

## కమర్షియల్ సినిమాలో 1000 తప్పులున్నా పట్టించుకోరు

## అనుపమ అనుపమ పరమేశ్వరన్.ల




మలయాళీ ముద్దుగుమ్మ అయినటువంటి అనుపమ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తాజాగా 'పరదా' అనే లేడి ఓరియెంటెడ్ మూవీతో మన ముందుకు వచ్చింది. అనుపమ పరమేశ్వరన్.. మలయాళీ ముద్దుగుమ్మ అయినటువంటి అనుపమ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తాజాగా 'పరదా' అనే లేడి ఓరియెంటెడ్ మూవీతో మన ముందుకు వచ్చింది. అయితే ఇన్ని రోజులు హీరోల సరసన నటించి సాంప్రదాయ బద్ధమైన హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ.. సడన్ గా టిల్లు స్క్వేర్, రౌడీ బాయ్స్ అనే సినిమాలతో గ్లామర్ డాల్ గా మారిపోయింది. ఈ రెండు సినిమాల్లో అనుపమ హాట్ రొమాన్స్ చేయడంతో ఆమె అభిమానులు సైతం షాక్ అయ్యారు.అలా అనుపమ అంటే కేవలం ట్రెడిషనల్ రోల్స్ మాత్రమే కాదు బోల్డ్ పాత్రలు కూడా చేస్తుంది అని ఈ సినిమాలతో ప్రూవ్ చేసింది.కి పవర్ స్టార్ టైం ఇస్తాడా.? కమర్షియల్ మూవీలపై అనుపమ కామెంట్.. అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా పరదా అనే



సినిమాతో మన ముందుకు వచ్చింది. ప్రవీణ్ కంద్రేవుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇటీవల మంచి టాక్ తెచ్చుకోగా.. దీనికి సక్సెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఇందులో సంచలన వ్యాఖ్యలు చేసింది అనుపమ. మరి అనుపమ కామెంట్లు ఎవరిని ఉద్దేశించి అనేది ఇప్పుడు తెలుసు కుందాం.. వెయ్యి త ప్పు లు న్నా . . క మ ర్షి య ల్ సినిమాలలో అవి కనిపించవు.. ఆగస్టు 22న అనుపమ నటించిన పరదా మూవీ విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాకి మంచి టాక్ రావడంతో కలెక్షన్లు కూడా భారీగానే వస్తున్నట్లు తెలుస్తోంది. అలా తాజాగా పరదా మూవీ సక్సెస్ మీట్ నిర్వహించారు చిత్ర యూనిట్. ఈ సక్సెస్ మీట్ లో పాల్గొన్న అనుపమ పరమేశ్వరన్ ఇండస్ట్రీలోని కొంతమందిని టార్గెట్ చేస్తూ షాకింగ్ కామెంట్లు చేసింది. అనుపమ మాట్లాడుతూ.. - సెప్టెంబర్ రేసు నుంచి కాంత అవుట్? "కమర్షియల్ సినిమాల్లో 1000 తప్పులు ఉన్నా అస్సలు పట్టించుకోరు. కానీ పరదా లాంటి ఒక ప్రయోగాత్మక సినిమాని మాత్రం ప్రతి విషయంలో విమర్శిస్తూ ఉంటారు. కమర్షియల్ సినిమాలు వాళ్లకు నచ్చితే చాలు ఎన్ని తప్పులున్నా పట్టించుకోరు. కానీ పరదా లాంటి సినిమాను మాత్రం అన్ని విషయాల్లో విమర్శిస్తారు. ఎందుకంటే ఇది లేడీ ఓరియంటెడ్ మూవీ కాబట్టి.. ఈ సినిమా ఇలా ఉండాలి.. అలా ఉండాలి అని విమర్శిస్తారు. భూతద్దంలో పెట్టి మరీ చూస్తారు. అయితే అది ఓకే.. నేను దాన్ని తప్పు పట్టడం లేదు.కానీ కనీసం ఇలాంటి సినిమాలు చేసినందుకు అభినందిస్తే చాలు. వాళ్లు చేసిన కొత్త ప్రయోగాన్ని గుర్తిస్తే చాలు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది అనుపమ.. - రజినీ 'కూలీ'.. అది కష్టంలా ఉందే! పరదా వెనుక ఇంత కష్టమా? అనుపమ మాట్లాడిన మాటలను చాలామంది సమర్థిస్తున్నారు. ఎందుకంటే లేడీ ఓరియంటెడ్ సినిమాలను దర్శకత్వం వహించడానికి గానీ.. డిస్ట్రిబ్యూట్ చేయడానికి గానీ.. నిర్మించడానికి గానీ ఎవరు కూడా ముందుకు రారు.. ఇవన్నీ పరదా సినిమా సమయంలో అనుపమ ఫేస్ చేసింది.. కాబట్టే తన మనసులో ఉన్న విషయాన్ని ఈ సక్సెస్ మీట్ లో బయట పెట్టింది.. అంతేకాదు పరదా మూవీ షూటింగ్ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చివరికి ఆగస్టులో విడుదల చేసుకోవడానికి లైన్ క్లియర్ అయిందట. అందుకే అనుపమ తన బాధనంతా సక్సెస్ మీట్ లో బయట పెట్టుకుంది.

## వోజి కి పవర్ స్టార్ టైం ఇస్తాడా.?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాకు విపరీతమైన ప్రమోషన్స్ చేశారు. పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాకు విపరీతమైన ప్రమోషన్స్ చేశారు. పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపించారు. వీరమల్లు సినిమాకు ఆ రేంజ్ బజ్ వచ్చింది అంటే అదంతా పవర్ స్టార్ వల్లే. ఐతే త్వరలో పవన్ కళ్యాణ్ ఓజీ రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు కూడా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రమోషన్స్ చేస్తాడా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. ఓజీ పవన్ కళ్యాణ్.. పవన్ కళ్యాణ్ ఇక మీదట తను చేసే ప్రతి సినిమాకు ఇదే రేంజ్ ప్రమోషన్స్ చేయాలని ఫిక్స్ అయ్యారు. వీరమల్లు సినిమా 4 ఏళు ్లగా చేశామని కాదు ఒక హీరోగా సినిమా ప్రమోషన్స్ ని భుజాన వేసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ రాబోతున్న ఓజీ సినిమాకు కూడా ప్రమోషన్స్ కి సిద్ధం అంటున్నారు. ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి కూడా పవన్ కళ్యాణ్ రెడీ అన్నారట. %బాశ్రీంశీ =ఝుం% - సెప్టెంబర్ రేసు నుంచి కాంత అవుట్? సినిమా ప్రమోషన్స్ గా రిలీజ్ ముందు రెండు మూడు రోజులు మీడియా చిట్ చాట్ కూడా ఉంటుందని తెలుస్తుంది. సుజిత్ ఈ సినిమాను చాలా ప్లానింగ్ తో చేస్తున్నాడని తెలుస్తుంది. రిలీజ్ ఇంకా నెల రోజులే ఉన్న ఓజీ సినిమా విషయంలో ప్రతి అప్డేట్ ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ ఇస్తుంది. ఓజీ సినిమాలో ఇంట్రెస్టింగ్ ఫ్యాక్టర్ గా థమన్ మ్యూజిక్ కూడా ఉండబోతుంది. పవర్ స్టార్ ఫ్యాన్ సుజిత్.. సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తుంది. నానితో సరిపోదా శనివారం తో సూపర్ హిట్ అందుకున్న ప్రియాంక ఓజీతో స్టార్ క్రేజ్ దక్కించుకోవాలని చూస్తుంది. పవన్ కళ్యాణ్ తో ఓజీ ప్రమోషన్స్ లో ప్రియాంక కూడా కనిపిస్తుందని చెప్పొచ్చు. పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాలో ఫ్యాన్ విజిల్ మూమెంట్స్ చాలా ఉన్నాయట. సుజిత్ కూడా పీకే ఫ్యాన్ కాబట్టి అతను తెర మీద పవర్ స్టార్ ని ఎలా చూడాలని అనుకుంటున్నాడో అలా చూపిస్తాడని అంటున్నారు. సో వీరమల్లు అంచనాలను అందుకోలేదు. నెక్ట్ ఓజీ తో సూపర్ హిట్ కొట్టాలని చూస్తున్నారు పవన్ కళ్యాణ్. ఫ్యాన్స్ కి ఈ మూవీపై క్రేజ్ బాగుంది. సినిమా నెల రోజుల ముందే యూఎస్ లో ఓజీ టికెట్స్ ఓపెన్ చేశారంటే సినిమా రేంజ్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. ఓజీతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేస్తున్న పాన్ ఇండియా అటెంప్ట్ మీద కూడా ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.